RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 124 శనివారం, జూన్ 15, 2024 పేజీలు : 4

### నకిలీ డాక్యుమెంట్ల కేసులో కార్పొరేటర్ అరెస్ట్

మీర్ పేట్: నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన కేసులో 13వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ కుమార్(నందు)ను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. చంపాపేట్ కు చెందిన కృష్ణ అనే వ్యక్తికి కొంగర కలాన్ లో ఉన్నటువంటి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు చూపించి రూ. 5 కోట్లకు అగ్రిమెంట్ చేశాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా చేయించకపోవడంతో కృష్ణకు అనుమానం కలిగింది. ఆ భూమికి భూ యజమాని వివరాలు తెలుసుకుని సంప్రదించగా... తమ భూమి ఎవరికీ అమ్మలేదని, ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని సదరు యజమాని చెప్పడంతో మోసపోయానని భావించిన కృష్ణ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## జెలెన్స్కీతో ప్రధాని మోడీ సమావేశం



బారీ (ఇటలీ): జి7 శిఖరాగ్ర సదస్సు కోసం ఇటలీలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, ప్రపంచ నేతలతో పలు కీలక ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇటలీలోని అపులియా ప్రాంతంలోని విలాసవంతమైన బోర్గో ఎగ్నాజియా రిసార్ట్‌లో సమ్మిట్ జరుగుతోంది. భారతదేశం జి-7 సమ్మిట్‌కు ఔట్‌రీచ్ కంట్రీగా ఆహ్వానించబడింది మరియు వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రధాని మోదీకి ఇదే మొదటి విదేశీ పర్యటన. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మరియు UK ప్రధాన మంత్రి రిషి సునక్‌లతో ప్రధాన మంత్రి ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అతను ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని మరియు పోప్ ఫ్రాన్సిస్‌ను కలిశాడు మరియు తరువాత వారితో కూడా చర్చలు జరపబోతున్నాడు. జెలెన్స్కీతో భేటీ అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇది ఉత్పాదకతతో కూడుకున్నదని, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత సుస్థిరం చేసుకునేందుకు భారత్ ఆసక్తిగా ఉందన్నారు. రష్యాతో యుద్ధం గురించి, భారతదేశం మానవ-కేంద్రీకృత విధానాన్ని విశ్వసిస్తుందని మరియు చర్చలు మరియు దౌత్యం ద్వారా శాంతికి మార్గం అని ప్రధాని పునరుద్ఘాటించారు.

మిస్టర్ మాక్రాన్‌తో ప్రధాని సమావేశం వివరాలను తెలియజేస్తూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ X లో పోస్ట్ చేసారు: "వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయిలకు తీసుకువెళుతున్నాము! PM @narendramodi 50e జి-7 సమ్మిట్ సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఏ ఇమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో సమావేశమయ్యారు. అపులియా, ఇటలీ,"

"రక్షణ, అణు, అంతరిక్షం, విద్య, వాతావరణ చర్య, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, క్రిటికల్ టెక్నాలజీలు, కనెక్టివిటీ మరియు సంస్కృతి వంటి అంశాలతో సహా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. కీలకమైన ప్రపంచ మరియు ప్రాంతీయ సమస్యలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు". జోడించారు. స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను ఉపయోగించి కైవ్‌కు $50-బిలియన్ల రుణాన్ని సమర్థించాలనే US ప్రతిపాదనపై నాయకులు అంగీకరించినందున శిఖరాగ్ర సమావేశంలో మొదటి రోజు రష్యా-ఉక్రెయిన్ వివాదం ఆధిపత్యం చెలాయించింది, US అధ్యక్షుడు జో బిడెన్ దీనిని "ముఖ్యమైన ఫలితం"గా అభివర్ణించారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు బలమైన సందేశం. తన నిష్క్రమణ ప్రకటనలో, PM మోడీ తన మూడవసారి ప్రధానమంత్రిగా తన మొదటి విదేశీ పర్యటన జి-7 సమ్మిట్ కోసం ఇటలీకి వెళ్లడం "సంతోషంగా" ఉందని చెప్పారు. "2021లో జరిగే జి-20 శిఖరాగ్ర సదస్సు కోసం నేను ఇటలీ పర్యటనను హృదయపూర్వకంగా స్మరించుకుంటున్నాను. గత ఏడాది ప్రధానమంత్రి మెలోని భారతదేశ పర్యటనలు మా ద్వైపాక్షిక ఎజెండాలో ఊపందుకోవడం మరియు లోతుగా మారడంలో కీలకపాత్ర పోషించాయి. మేము భారతదేశం-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏకీకృతం చేయడానికి మరియు బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాము. ఇండో-పసిఫిక్ మరియు మధ్యధరా ప్రాంతాలలో సహకారం" అని అతని ప్రకటన పేర్కొంది.

## తీహార్ జైలులో కవితతో కెటిఆర్



న్యూఢిల్లీ: తీహార్ జైలులో ఉన్న కవితను ఆమె సోదరుడు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు వెళ్లి కలిశారు. ఆయన శుక్రవారం కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇదిలావుండగా ఇటీవల కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరో రెండు వారాలపాటు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించిన విషయం తెలిసిందే. దీంతో కవిత ఈ నెల 21 వరకు రిమాండ్ లో ఉండనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ టిడిపి కొత్త అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ రావు



అమరావతి: ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడిగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా నియమితులు కావడంతో అచ్చెన్నాయుడు స్థానంలో టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావును పార్టీ అధిష్ఠానం నేడు నియమించింది. దీనిపై పల్లా శ్రీనివాసరావు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువనేత నారా లోకేశ్ కు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులకు కృతజ్ఞతలు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా తన బాధ్యతలు సమర్థంగా నిర్వహించి, పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన అచ్చెన్నాయుడికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నన్ను వెన్నుతట్టి నడిపిస్తున్న కార్యకర్తలకు, గాజువాక ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను" అంటూ పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్‌కు అధిక ప్రాధాన్యం...
## ఆరు శాఖలతో అగ్రతాంబులం



ఎపిలో అధికార టిడిపి కూటమి అధికారంలో వచ్చేందుకు విశేష కృషి చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు తన మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. ఉప ముఖ్య మంత్రి హెూదాతో పాటు జనసేనానికి కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధితో పాటు.. గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పవన్‌కు కేటాయించారు చంద్రబాబు. పవన్ కు ఆరు శాఖలను అప్పగించి తన అభిమానాన్ని చాటుకున్నారు టిడిపి అధినేత.. అలాగే జనసేన మంత్రులకు సైతం చంద్రబాబు ప్రాధాన్యత శాఖలనే ఇచ్చారు. సామర్లకోట నుంచి గెలుపొందిన కందుల దుర్గేష్ కే సినిమాటోగ్రఫితో పాటు పర్యాటక శాఖను ఇవ్వగా, తెనాలి నుంచి విజయం సాధించిన నాదేండ్ల మనోహర్ కు ఆహార, పౌర సరఫరాతో పాటు వినియోగదారుల వ్యవహారాల శాఖను కేటాయించారు.

**పవన్ కు, మంత్రులకు చందబాబు విషెస్...**

ఏపీ మంత్రులకు నేడు శాఖలు కేటాయించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా నూతన మంత్రుల పనితీరు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో కొత్త అధ్యాయం మొదలవుతోందని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు. ఏపీ క్యాబినెట్ లోని మంత్రులు అందరికీ శాఖలు కేటాయించడం జరిగింది. వారందరికీ కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మేం అందరం కలిసి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తామని, ప్రజా పాలనా శకానికి నాంది పలుకుతామని ప్రతిజ్ఞ చేశాం. మంత్రులుగా పోర్ట్ ఫోలియోలు అందుకున్న మీరు మన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తారని గట్టిగా నమ్ముతున్నాను. ఈ పవిత్రమైన బాధ్యతలతో కూడిన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న మీకందరికీ బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## నగరంలో జులై 7 నుంచి బోనాలు పండుగ




హైదరాబాద్: నగరంలో జులై 7 నుంచి బోనాలు వేడుకలు జరుగనున్నాయి. గోల్కొండలోని జగదాంబికా గుడిలో మొదలు కానున్నది. హిందువుల క్యాలండర్ ప్రకారం ఆషాడంలో బోనాలు మొదలవుతాయి. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుంది. భక్తులు అమ్మవారికి నైవేద్యం పెడతారు. అలంకరించిన కుండల్లో సమర్పిస్తారు.

హైదరాబాద్ నగరంలో ప్రతి ఏడాది బోనాలు మూడు దశలలో జరుగుతుంది. వాటిని గోల్కొండ బోనాలు, లష్కర్ బోనాలు, ఉజ్జయినీ మహంకాళి బోనాలు అని జరుపుకుంటారు.

హైదరాబాద్ లోని హరీబౌలి లో ఉన్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి గుడి, లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి గుడిలో బోనాల ఉత్సవాలు ముగుస్తాయి. 150 ఏళ్ల క్రితం కలరా మహమ్మారి రావడంతో తొలిసారి ఈ బోనాలు పండుగ వేడుకలు జరుపుకున్నారని కథనం. మహంకాళి అమ్మవారి ఆగ్రహం కారణంగానే నాడు కలరా వ్యాపించిందని ఓ నమ్మకం. అప్పటి నుంచి అమ్మవారికి బోనాలు వేడుకలు జరుపుకుంటున్నారు హైదరాబాద్ నగర ప్రజలు.

## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ?



న్యూఢిల్లీ: కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపిగా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేరళలోని వయనాడ్, యూపీలోని రాయ్ బరేలీ రెండు పార్లమెంట్ స్తానాల్లో పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే, రాహుల్ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ స్థానం నుంచి ప్రియాంకా గాంధీ బరిలోకి దిగనున్నట్లు సమాచారం. కాగా, ఎన్నికల్లో ప్రియాంకా గాంధీ..కాంగ్రెస్ తరుపున విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే, ఆమె ఇంతవరకు ఎన్నికల్లో పోటీ చేయలేదు.

## ప్రహరీ కూలి ముగ్గురు మృతి



**మంచిర్యాల :** జిల్లా కేంద్రంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. సెల్లార్ పనుల్లో నిమగ్నమైన కూలీలపై పక్కనే ఉన్న ఖాళీ స్థలం కోసం నిర్మించిన గోడ కూలడంతో ముగ్గురు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకెళ్తే%ౌ% జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌర స్తా వద్ద భవన నిర్మాణంలో భాగంగా సెల్లార్ పనులు చేస్తుండగా పక్కనే ఉన్న మరో స్థలానికి చెందిన ప్రహరీ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరిని గుర్తించిన స్థానికులు శిథిలాల నుండి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. వీరంతా కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా, చింతనమనెల్లి మండలానికి చెందిన వారని తెలుస్తోంది. ఉపాధి కోసం మంచిర్యాలకు వచ్చి భవన నిర్మాణ కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. శంకర్, పోషన్న మానెపల్లికి చెందిన వారు కాగా హన్మం తు రత్నాపూర్ నివాసిగా స్థానికులు తెలిపారు. భవన నిర్మాణంలో భాగంగా సెల్లార్‌లోని పిల్లర్ పనుల్లో నిమగ్నమై ఉన్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిపి**

జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో ఓ ఇంటి నిర్మాణం పనులను చేస్తుండగా గోడ కూలి మగ్గురు కూలీలు మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపి శ్రీనివాస్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని అభిప్రాయపడ్డారు. సంఘటనకు సంబంధించిన దానిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని అన్నారు.

## కువైట్ అగ్నిప్రమాదంలో ముగ్గురు ఎపి వాసులు మృతి

కువైట్ దేశంలో జరిగిన అగ్నిప్రమాదంలో చనిపోయినవారిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ కు చెందినవారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన లోకనాథం, పశ్చిమ గోదావకి జిల్లా అన్నదేవరపాడుకు చెందిన ఈశ్వరుడు, ఖండవల్లికి చెందిన మెల్లోటి సత్యనారాయణలు అగ్ని ప్రమాదంలో మృతి చెందారని.. కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. మృతదేహాలను ఇండియన్ ఎయిర్?ఫోర్స్ విమానంలో తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణకు చెందిన మరో ముగ్గురు భవనం పై నుంచి స్వల్ప గాయాలతో ప్రాణాలను దక్కించుకున్నారని చెప్పారు. కాగా, గత బుధవారం తెల్లవారుజామున కువైట్‌లోని మంగ్‌ఫలోని కార్మికులు ఓ భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో 5 వేల కిలోల డ్రగ్స్ ధ్వంసం



హైదరాబాద్: సైబరాబాద్‌లో ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు ధ్వంసం చేశారు. మూడేళ్లుగా పట్టుబడిన వివిధ రకాల డ్రగ్స్ ను ఈరోజు ధ్వంసం చేశారు. ఈ మేరకు అధికారులు ప్రకటించారు. బాలానగర్, రాజేంద్రనగర్, మాదాపూర్, మేడ్చల్, శంషాబాద్ మండలాల్లోని 30 పోలీస్ స్టేషన్ల పరిధిలో 122 కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్‌ను ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే 2600 లీటర్ల హాష్ ఆయిల్, కొకైన్‌ను అధికారులు ధ్వంసం చేశారు. హైదరాబాద్ సమీపంలోని బయో మెడికల్ ఫ్యాక్టరీలో ఈ డ్రగ్స్‌ను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన డ్రగ్స్‌లో 15 రకాల నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నాయి.

## సంపాదకీయం

# బంగారు తల్లులకు బాత్ రూమ్‌లు కట్టరా?

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో మౌలిక వసతులు చేపట్టడానికి ఇచ్చిన ఉత్తర్వులు GO Ms No -5 జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఈ కమిటీలు పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించటం కోసం పది అంశాలుగా శ్రీకారం చుట్టాయని చెబుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎంతో ప్రశంసనీయమైనదని వ్యాఖ్యానిస్తున్నారు. ఇంత వరకు బాగానే వుంది కానీ రాష్ట్రంలో నిన్నటి నుండి బడి గడప తొక్కుతున్న బంగారు తల్లులకు బాత్‌రూమ్ సౌకర్యాలు కల్పించడానికి ముఖ్యమంత్రికి మనసెందుకు రావడం లేదని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలు -25,331, మాధ్యమిక పాఠశాలలు 6883, ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు 123, మాధ్యమిక హైస్కూల్ 202, మాధ్యమిక సెకండరీ స్కూల్స్ 9937, ప్రాథమిక మాధ్యమిక మాధ్యమిక సెకండరీ స్కూల్స్ 817... మొత్తం 43,293 వేల వరకు ఉన్న పాఠశాలల్లో 35 వేలకు పైగా పాఠశాలలకు మూత్రశాలలు లేవు. మూత్రశాలలు ఉన్నా వాటిని ఉపయోగించడానికి ఏమాత్రం పనికిరాకుండా తయారైనవి. నీటి సౌకర్యం లేని కారణంగా అనేక విద్యాసంస్థల్లో మూత్రశాలకు తాళాలు పడివున్నాయి. మూత్రశాలలు, నీటి సౌకర్యం కలిగివున్న విద్యా సంస్థలకు స్కావెంజర్ పోస్ట్ లేని కారణంగా తీవ్రమైన దుర్వాసనలు వస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్‌లో సుమారు 30 లక్షల మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి మాత్రమే మూత్రశాలల సౌకర్యం ఉన్నదని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. పట్టణ, నగర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులకు మూత్రశాలలు లేని కారణంగా వారు చెప్పుకోలేని బాధలకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థినులు చెట్టు పుట్టలు చాటున చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. కొన్ని చోట్ల విద్యార్థినులు గోనె బస్తాలతో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించుకుంటున్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్న విద్యార్థినులకు సైతం తగినన్ని మూత్రశాలు లేవు. రాష్ట్రంలో రెండు వేల హాస్టల్స్ ప్రైవేటు భవనంలో నడుస్తున్నాయి. ఈ భవనాలలో 200 మంది విద్యార్థులకు రెండు బాత్‌రూములు మాత్రవే ఉంటున్నాయి. కొన్నిహాస్టల్స్‌లో విద్యార్థినులు పాత చున్నీలతో మూత్రశాలలను నిర్మించుకుంటున్నారు. మరికొన్నిచోట్ల కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం కోడి కూతకన్న ముందే లేచి చెరువులు, వాగులు చెంతకు చేరుతున్నారు. ఇలా ఆరు బయటకు వెళుతున్నప్పుడు పదుల సంఖ్యలో విద్యార్థినులు విష సర్పాల కాటుకు గురై, నీటి ప్రవాహంలో పడి చనిపోతున్నారు. కొన్ని జిల్లాలలో పాఠశాలలకు వస్తున్న మహిళా టీచర్లకు సైతం మూత్రశాలల సౌకర్యం లేక కేవలం మూత్రశాలల కొరకే స్కూల్ పక్కన గల ఇంటిని అద్దెలకు తీసుకుంటున్నారు 77 సంవత్సరాల పాలనలో భావి పౌరులు మరుగుదొడ్లు లేక, బహిరంగ ప్రదేశాలలో కాలకృత్యాలు తీర్చుకోవడం స్వతంత్ర భారతదేశంలో సిగ్గుపడాల్సిన విషయం. పాఠశాలలకు హాజరవుతున్న బాలికల సంఖ్య తక్కువ. ఆ కాస్త మంది కూడా చదువు నుండి జారిపోవడానికి మూత్రశాలల సౌకర్యం లేకపోవడం ఒక ప్రధాన కారణం అని అనేక సర్వేలు తెలుపుతున్నాయి అయితే మన పాలకులకు మూత్రశాలలు నిర్మించాలనే స్పృహ కలగడం లేదు. పిడికెడు మంది కొలువుదీరిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండే భవనంలో ముత్రశాలలకు లక్షల రూపాయలు ఖర్చు పెడతారు. కోట్ల నిధులు వెచ్చించి మూత్రశాలలు నిర్మించినట్లు ఈ మధ్య మీడియాలో ప్రసారమైంది. కొంతమంది కోసం ప్రజా ధనాన్ని మంచినీళ్లలాగా ఖర్చు చేసే పెద్దలు. లక్షలాది మంది పేదింటి బిడ్డలకు మూత్రశాలలు నిర్మించటానికి మనసు ఒప్పడం లేదు. విద్యాసంస్థలలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేకపోతే కోర్టు తీవ్రంగా మందలిస్తూ ఆరు నెలల్లో అన్ని విద్యాసంస్థలకు మూత్రశాలలూ, మంచినీటి సౌకర్యం కల్పించాలని మళ్లీ ఆదేశించింది. అయినా ప్రభుత్వం కాళ్లు కదపలేదు. ఆడపిల్లగా పుట్టినందుకా మాకు ఇంత 'ఘోష అంటూ విద్యార్థినీలు నిలదీస్తున్నా స్పందించే నాధుడే లేదు. మన పక్కనే తమిళనాడు, పంజాబ్ ఉత్తరప్రదేశ్, హర్యానా తదితర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించడంలో బాగా వెనకబడిపోయిందని జాతీయ సర్వేలు తెలుపుతున్నాయి. విద్యా హక్కు చట్టం వస్తే మన విద్యా సంస్థలకు సకల సౌకర్యాలు వస్తాయని ప్రభుత్వాలు చెప్పాయి. ఈ చట్టం అమల్లోకి వచ్చి 14 సంవత్సరాలు పూర్తయింది. అయినా పాఠశాలల్లో ఈ మౌలికమైన మార్పులు జరగలేదు. మూత్రశాలల సౌకర్యం మెరుగుపడలేదు. పాలకులకి ఓట్లు రాల్చే పథకాల పైన ఉన్న ప్రేమ బాలికల విద్యా భవిష్యత్తుపై లేకపోవడం దురదృష్టకరం. మన మూత్రశాలల్లో చిట్టి తల్లులకు చింతలు తీర్చేవారు లేకపోవడం ఘోరం. మూత్రశాలల సమస్యల పరిష్కారం కోసం బంగారు తల్లులందరూ భద్రకాళులు కావాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపై ఒత్తిడి తెచ్చి కనీస సౌకర్యాలకై పోరాడాలి..!

# విస్తరణకు రెడీ... భారమంతా అధిష్టానంపైనే



**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండే అవకాశాలున్నాయి. ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని చెబుతున్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తులు పూర్తి చేసినట్లు తెలిసింది. ఢిల్లీ పెద్దల నుంచి మంత్రివర్గ విస్తరణకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో ఇంకా ఆరు స్థానాలు ఖాళీగానే ఉంచారు. అనేక శాఖలను పలువురు మంత్రులు చూస్తున్నారు. ఇది వారికి కొంత ఇబ్బందిగా మారింది. దీంతో పాటు కొన్ని సామాజికవర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో ఈసారి వారికి అవకాశమివ్వాలని నిర్ణయించారని తెలిసింది. ఇటీవల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరయిన రేవంత్ ఈ మేరకు విస్తరణకు సంబంధించిన హామీని పొందినట్లు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ రెడ్డి త్వరగానే విస్తరణకు రెడీ అవుతున్నారని తెలిసింది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కసరత్తు జరుగుతోంది. ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిస్థాయి మంత్రివర్గం ఉండాలని రేవంత్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మాత్రమే కేబినెట్ లో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏర్పడిన తొలి మంత్రివర్గంలో పన్నెండు మందికే స్థానం దక్కింది. మరికొందరికి అవకాశం ఇవ్వాలని ఆలోచించినా లోక్‌సభ ఎన్నికల తర్వాత మిగిలిన స్థానాలను భర్తీ చేయాలన్న ఆలోచనలో హైకమాండ్ ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో అందరూ కలసి పనిచేసేందుకు కొన్ని ఖాళీలను కావాలని అలాగే ఉంచారు. మంత్రివర్గంపై ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి గత ఎన్నికల్లో ఒక్కరూ కాంగ్రెస్ నుంచి గెలవలేదు. మొన్న కంటోన్మెంట్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేష్ విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికలు పూర్తి కావడంతో విస్తరణ చేపట్టాలని ఆలోచిస్తున్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో రెడ్డి సామాజికవర్గం నుంచి నలుగురు మంత్రులుండగా, ఎస్సీ, బీసీ సామాజికవర్గాల నుంచి ఇద్దరు, ఎస్టీ, కమ్మ, వెలమ సామాజికవర్గాల నుంచి ఒక్కొక్కరు లెక్కన కేబినెట్ లో చోటు దక్కింది. అయితే ఈసారి విస్తరణలో మైనారిటీలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. మైనారిటీకి చెందిన వారిని ఎమ్మెల్సీగా చేసి కేబినెట్ లో చోటు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. దీంతో పాటు ముదిరాజ్ వర్గానికి చెందిన వారికి కూడా ఈసారి కేబినెట్ లో ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయి. అయితే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవి ఇచ్చే ఆలోచనలో మాత్రం కాంగ్రెస్ నాయకత్వం లేదు. అది పార్టీ క్యాడర్ లోకి తప్పుడు సంకేతాలు పంపుతుందని భావిస్తున్నారు. అందుకే పార్టీకి గత ఎన్నికల్లో పనిచేసిన వారికే కేబినెట్ లో చోట కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. ఈ జిల్లా నుంచి ఒకరికి అవకాశం ఉండనుంది. నిజామాబాద్ జిల్లా నుంచి కూడా ఈసారి కేబినెట్ లో ఒకరికి ఛాన్స్ ఉంటుందని చెబుతున్నారు. అయితే రెడ్డి సామాజికవర్గాల నుంచి కాకుండా ఇతర సామాజిక వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న యోచనలో రేవంత్ ఉన్నారు. పార్టీ కో?సం పనిచేసి త్యాగాలు చేసిన వారిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎవరిని నొప్పించకుండా కేబినెట్ కూర్పు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. అయితే కేబినెట్ విస్తరణ చేసినా రేవంత్ రెడ్డి ఆ నెపాన్ని హైకమాండ్ పైనే నెట్టే అవకాశముంది. తనకు ఏమాత్రం సంబంధం లేదని, హైకమాండ్ సూచన మేరకే తాను విస్తరణ చేశానని చెప్పే అవకాశాలు ఎక్కువ. అయితే ఎక్కువ అసంతృప్తులు చోటు చేసుకోకుండా, మంత్రి పదవి రాని వారికి తర్వాత జరిగే మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పిస్తామన్న హామీ కూడా గట్టిగా ఇవ్వాలన్న నిర్ణయంతో రేవంత్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద అతి త్వరలోనే రేవంత్ రెడ్డి తన మంత్రివర్గాన్ని విస్తరించబోతున్నారన్న వార్త తెలిసిన వెంటనే ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

# నిద్రలో విద్యశాఖ అధికారులు



**వరంగల్:** విద్యా శాఖలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చినా, అధికారులు మాత్రం పాత ప్రభుత్వమనే భ్రమల్లోనే ఉన్నారు. మొద్దు నిద్ర వీడడంలేదు. దాని ఫలితమే తెలంగాణలో పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలేం జరిగింది?తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. తెలుగు పాఠ్య పుస్తకం ముందుమాటలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, విద్యాశాఖ మంత్రిగా సబిత ఇంద్రారెడ్డి పేర్లు యధాతథంగా ఉంచేశారు. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. దీనికి బాధ్యులు ఎవరన్నదానిపై విచారణ మొదలైంది. పాఠ్య పుస్తకాలను కనీసం చూడకుండా పంపిణీ చేయడంపై విద్యాశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ లో కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటింది. అయినా అధికారులు ముందుమాట మార్చకపోవడాన్ని చాలా మంది తప్పుబట్టారు. పుస్తకాలు చూసుకుని విద్యార్థులు సంతోషంగా ఉన్న సమయంలోనే ప్రభుత్వం షాకింగ్ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలన్నీ వాపస్ తీసుకోవాలని విద్యాశాఖను ఆదేశించింది. దీంతో ఉపాధ్యాయులు పంపిణీ చేసి పుస్తకాలన్నీ తిరిగి తీసుకునే పనిలో ఉన్నారు. విద్యాశాఖ పుస్తకాలు వాపస్ తీసుకోవడానికి ప్రధాన కారణం.. పుస్తకాల్లో ముందు మాట మార్చకపోవడమే అని తెలుస్తోంది. గత బీఆర్ఎస్ సర్కార్.. ముందు మాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి పేర్లతో ముద్రించి పంపిణీ చేసింది. ఈసారి పుస్తకాలు ముద్రించిన తెలుగు అకాడమీ.. ముందు మాట మార్చలేదు. దీంతో అన్ని పుస్తకాల్లో పాత ముందుమాటనే ముద్రించింది. ఇందులో పొరపాట్లు ఉన్నాయి. పొరపాటును గుర్తించిన ఉపాధ్యాయులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు పుస్తకాలపై మాజీ సీఎం కేసీఆర్ ఫొటోతోపాటు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, సంజాలకులు జగదీశ్వర్ పేర్లు కూడా ఉన్నాయి. దీంతో అలర్ట్ అయిన విద్యాశాఖ అన్ని పాఠ్య పుస్తకాలను వాపస్ తీసుకోవాలని ఆదేశించింది. పాఠ్య పుస్తకాలు వాపస్ తీసుకున్న విద్యా శాఖ, కొత్తవి ఎప్పుడు పంపిణీ చేస్తారు.. పుస్తకాల్లో ముందు మాట మార్చడానికి ఎంత సమయం పడుతుంది.. అప్పటి వరకు పాఠాలు ఎలా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎలాంటి నిర్ణయం తీసుకుంటామనే విషయంలో ప్రభుత్వం నుంచిగానీ, విద్యా శాఖ నుంచిగానీ ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం నుంచి పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను ఉపాధ్యాయులు వెనక్కి తీసుకున్నారు. విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంపై ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇక పుస్తకాలతో కుస్తీ



**హైదరాబాద్:** వేసవి సెలవులు తర్వాత తెలంగాణలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 లక్షల మంది విద్యార్థులున్నారు. పాఠశాలలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. ముఖ్యంగా తరగతి గదులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. తొలిరోజు విద్యార్థులకు పుస్తకాలు, నోటు బుక్స్, యూనిఫామ్‌లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కొన్ని స్కూల్స్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు వాటిని విద్యార్థులకు ఇవ్వనున్నారు. అయితే ఈనెల 6 నుంచి బడిబాట కార్యక్రమం మొదలైంది. 19 వరకు జరగనుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించనున్నారు. ఇక స్కూళ్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఎస్‌హెచ్జీ గ్రూపుల సభ్యులు, టీచర్లు, ఇతర ఉన్నతాధికారులుంటారు. స్కూల్స్ పరిధిలో చేపట్టే ప్రతీ పనిని ఈ కమిటీల ద్వారా నిర్వహిస్తారు. ఈ ఏడాదిలో ఇప్పటికే సుమారు 600 కోట్ల రూపాయలతో మరమ్మతులు పూర్తి చేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విద్యాశాఖ ప్రకటించింది. దీనికి ప్రకారం మొత్తం 229 పనిదినాలు ఉండనున్నాయి. ఏప్రిల్ 24 వరకు పాఠశాలలు కొనసాగుతాయి. అక్టోబర్ 13 నుంచి 25 వరకు అంటే దాదాపు 13 రోజులు దసరా సెలవులు ఉంటాయి. డిసెంబర్ 23 నుంచి 27 క్రిస్మస్, వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 17 వరకు ఆరురోజుల పాటు సంక్రాంతి సెలవులుంటాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారానికి పదో తరగతి సిలబస్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే విద్యార్థులకు ప్రతీ రోజూ ఐదు నిమిషాలపాటు యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహించనున్నారు.

**గురు కులాలు క్లోజేనా...**

తెలంగాణ రాష్ట్రం వచ్చాక.. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ పార్టీ.. విద్యార్థుల చదువు కోసం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసింది. కులాలు, మతాల ప్రాతిపదికన వీటిని ఏర్పాటు చేసింది. బీసీ, ఎస్సీ, మైనారిటీ గురుకులాల పేరుతో సుమారు వెయ్యికిపైగా గురుకులాలు ఏర్పాటు చేశారు. ఉచిత విద్యా, భోజనంతోపాటు వసతి కూడా కల్పిస్తుండడంతో గురుకులాలకు ఆదరణ పెరిగింది. అడ్మిషన్లకు పోటీ పడుతున్నారు విద్యార్థులు. ప్రవేశ పరీక్ష ద్వారా ప్రభుత్వం అడ్మిషన్లు కల్పిస్తోంది. ఇక గురుకులాల్లో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచితంగా విద్య అందుతోంది. ఆరో తరగతిలో చేరిన విద్యార్థులు ఉచితంగా ఇంటర్ వరకు చదివే అవకాశం ఉంది. పుస్తకాలు, యూనిఫాంలు, భోజనంతోపాటు ఉయదం టిఫిన్స్, సాయంత్రం స్నాక్స్ ఇలా రుచికమైన భోజనం కూడా పెడుతున్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక పిల్లలు ఫోన్లకు ఎడిక్ట్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో చేర్పిస్తున్నారు. బాలికలు, బాలురకు కూడా వేర్వేరుగా హాస్టల్స్ ఉండడం, నిపుణులైన ఉపాధ్యాయులు ఉండంతో గురుకులాల విద్యార్థులు ఫలితాల్లోనూ సత్తా చాటుతున్నారు. రెండు రోజుల క్రితం గురుకులాలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిల్లలను గురుకులాల్లో చేర్పించడం వలన పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య ఉన్న సంబంధాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఈమేరకు ఇటీవల ఓ నివేదిక అందిందని వెల్లడించారు. తద్వారా పిల్లలను చిన్నప్పుడే గురుకులాల్లో చేర్పించడం మంచిది కాదు అని పేర్కొన్నారు. దీంతో రేవంత్ సర్కార్ గురుకులాలను మూసివేస్తుందా అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు ఎత్తివేయకపోవచ్చు కాని, ఐదో తరగతిలో ప్రవేశాలు కల్పించకుండా 8వ తరగతిలో కల్పిస్తారని కొందరు పేర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నెటిజన్లు స్పందిస్తున్నారు. పేదలకు వరంగా ఉన్న గురుకులాలను ఎత్తివేయొద్దని కోరుతన్నారు. కేసీఆర్ మీద కోపంతో పిల్లల భవిష్యత్‌తో ఆడుకోవద్దని కొందరు సూచిస్తున్నారు. గురుకులాలు ఎత్తేయాలని ఆలోచన చేస్తున్నారా అని చాలా మంది ప్రశ్నించారు.

# రుణమాఫీపై కొత్త గైడ్ లైన్స్



**హైదరాబాద్:** రుణమాఫీ స్కీమ్ పై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు రూ. 2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని గత కొద్దిరోజుల కిందట సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన సంగతి తెలిసిందే. ఎన్నికలు ముగియటంతో రుణమాఫీపై రేవంత్ సర్కార్?గట్టిగా ఫోకస్ చేసే పనిలో పడింది. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన నేపథ్యంలో? ఏ విధంగా అమలు చేస్తారనే దానిపై రైతుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా కటాఫ్ తేదీ ఎలా ఉంటుందనే దానిపై చర్చ జరుగుతోంది. దీనికితోడు ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఎలా సాధ్యమవుతుందనేది కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచే అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే రేవంత్ సర్కార్ మాత్రం?. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని చెబుతున్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ కోసం రూపొందించే విధివిధానాలపై సర్కార్ ఇప్పటికే ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ వారంలోనే మంత్రివర్గం సమావేశం అవుతుందని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా రుణమాఫీపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారని ప్రభుత్వ వర్గాల మేరకు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న రుణాలు ఎన్ని?? కటాఫ్ తేదీని నిర్ణయించటం, అధిక సంఖ్యలో రైతులకు లబ్ధి చేకూర్చే మార్గాలపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. దాదాపు ఈ సమావేశం తర్వాత?. కీలక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది. అయితే రుణమాఫీ గైడ్ లైన్స్ విషయంలో ప్రభుత్వం సరికొత్త ఫార్ములాను కూడా పరిశీలిస్తోందని సమాచారం..!రుణమాఫీ స్కీమ్ లో లబ్ధిదారులుగా ఎవరిని గుర్తించాలి..? ఎలాంటి రుణాలకు ఈ స్కీమ్ ను వర్తించాలనే దానిపై కూడా సర్కార్ పలు ఆలోచనలు చేస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ లో కింద అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తోంది. అయితే ఈ స్కీమ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పన్నులు చెల్లించే వారికి వర్తించదు. కేవలం రైతులకు మాత్రం వర్తిస్తుంది. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పలు పదవుల్లో ఉండే వారిని కూడా ఈ స్కీమ్ ను మినహాయించారు. వీటితో పాటు మరికొన్ని మార్గదర్శకాలు కూడా ఈ స్కీమ్ కు సంబంధించి ఉన్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం కిసాన్ ) మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుంటే ఎలా ఉంటుంది..? ఫలితంగా అసలు రైతులకు మేలు జరుగుతుందా..? ఈ స్కీమ్ ను విజయవంతంగా అమలు చేయటంలో ఈ గైడ్ లైన్స్ ఎంతవరకు పని చేస్తాయనే దానిపై కూడా తెలంగాణ ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా?. రుణమాఫీ డబ్బులను ఏ విధంగా చెల్లించాలనే దానిపై కూడా సర్కార్ పలు ఫార్ములాలను పరిశీలించినట్లు సమాచారం. ప్రభుత్వం ముందు అనేక మార్గాలు ఉండగా.. వీటిన్నింటిపై కేబినెట్ లో సమగ్రంగా చర్చించి? ఓ నిర్మయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. రేపోమాపో కేబినెట్ భేటీకి సంబంధించి ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే?. ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# ఎద్ద ప్లాన్ లో మల్లారెడ్డి



**హైదరాబాద్:** ఏపీలో బంపర్ మెజార్టీతో చారిత్రక విజయం నమోదు చేసింది టీడీపీ. ఈ సారి ఎన్నికల్లో పోటీచేయని టీడీపీ తెలంగాణలో దాదాపు మూతపడింది. దాంతో ఇప్పుడు సైకిల్ పార్టీకి తెలంగాణంలో డిమాండ్ పెరుగుతున్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్‌లో చేరదామంటే అక్కడ తలుపులు తెరుచుకోని బీఆర్ఎస్ నేతలకు టీడీపీనే దిక్కులా కనిపిస్తుందంట. అలాంటి వారిలో మాజీ మంత్రి మల్లారెడ్డి ముందు వరుసలో కనిపిస్తున్నారు. సైకిల్ ఎక్కేందుకు ఆయన చంద్రబాబు నాయుడుతో మంతనాలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నారంట. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కారు దిగి సైకిల్ ఎక్కేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అందుకు మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నేతలతో రహస్య మీటింగ్ ఏర్పాటు చేసి సమాలోచనలు జరిపారంట. ఆస్తుల రక్షణకు మల్లారెడ్డి తెలంగాణలో సరికొత్త రాజకీయానికి తెరలేపే ఆలోచనలో ఉన్నారంట. మల్లారెడ్డి టీడీపీలోకి వెళ్తే ఆయనతో పాటుగా మరికొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా వెళ్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది. వ్యాపార వేత్తగా ఉన్న మల్లారెడ్డి 2014లో రాజకీయ ఆరంగేట్రం చేసి తెలుగుదేశం నుంచి మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచి.. ఏడాదిన్నరకే బీఆర్ఎస్ లో చేరారు. తర్వాత మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి.. కేసీఆర్ సర్కారులో ఇష్టారాజ్యంగా చక్రం తిప్పారు. పార్టీ మారినా టీడీపీ అధినేతతో చంద్రబాబునాయుడుతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారంట ఆయన. 2024 శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినా.. మేడ్చల్ నియోజవర్గం నుండి మల్లారెడ్డి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి వెళ్లేందుకు మల్లారెడ్డి, ఆయన అల్లుడు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేశారు. కర్ణాటక వెళ్లి డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్‌తో రాయబారాలు నడపాలని చూశారు. ఆ క్రమంలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవగానే మల్లారెడ్డి తన కుమారుడు భద్రారెడ్డికి మల్కాజ్ గిరి కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఇక చేసేది ఏం లేక బిఆర్ఎస్ లోనే కొనసాగుతానని స్టేట్‌మెంట్‌లు ఇచ్చి సైలెంట్ అయ్యారు. మొదట నుండి మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అక్రమాలు జరుగుతున్నాయి అని విమర్శలు ఉండేవి. తాను మంత్రిగా ఉన్నంత కాలం ఒక్కటి బయటకు రాకుండా మేనేజ్ చేస్తూ.. కాలేజ్ చుట్టూ పక్కల భూములను కబ్జాలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారం కోల్పోయిన వెంటనే మల్లారెడ్డి అక్రమాలు అన్ని ఒక్కటిగా బయటకు వస్తుండడంతో వాటిని కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు మల్లారెడ్డి.

## కలకలం రేపుతున్న జిల్లా సహకార బ్యాంక్ అధికారులు వ్యవహారం

**కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా సహకార బ్యాంక్ అధికారుల వ్యవహారం కలకలం రేపింది. డీసీసీబీ తీరుపై లింగంపేట్ మండలం పోల్కంపేట్ లో రైతులు ఆందోళనకు దిగారు. పంట పొలాల్లో ఎర్ర జెండాలు పాతడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై మండిపడ్డారు. బ్యాంక్ అధికారులు దౌర్జన్యం నశించాలి అంటూ నినాదాలు చేసారు. రైతుల భూముల్లో పాతిన ఎర్ర జెండాలు తోలగించాలని నిరసనకు దిగారు. రుణాలు చెల్లించకపోతే భూములను వేలం వేస్తామని బ్యాంకు అధికారులు అంటున్నారు. వడ్డీ మాఫీ చేస్తే రుణాలు చెల్లిస్తామని అన్నదాతలు అంటున్నారు. రైతుల ధర్నా కు మాజీ ఎమ్మెల్యే సురేందర్ సంఘీభావం తెలిపారు.

## కేంద్రంలో చక్రం తిప్పనున్న చంద్రబాబు

**రాజమండ్రి:** ఢిల్లీకి చక్రం తిప్పి వచ్చే అవకాశం చంద్రబాబుకు వచ్చిందని మాజీ పార్లమెంటు సభ్యుడు అరుణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లా?తూ ఏపీ ఫలితాలతోనే మోదీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చంద్రబాబు పై ఆధారపడాల్సి వచ్చిందన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకుంటారని తాను భావిస్తున్నానని ఉండవల్లి అరుణ్ణ కుమార్ తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన అన్నింటినీ సాధించుకునే దిశగా చంద్రబాబు ప్రయత్నించాలని ఉండవల్లి కోరారు. పదేళ్లు ఇలాంటి అవకాశం దక్కలేదని, ఇలాంటి అరుదైన అవకాశం మరోసారి వచ్చేందుకు ఛాన్స్ లేదన్నారు ఉండవల్లి అరుణ్? కుమార్. ఏపీలో బీజేపీతో కలవకపోయినా టీడీపీ, జనసేన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేవని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే బీజేపీ ముందుగానే ఈ రెండు పార్టీలతో పొత్తు కలుపుకుని మోదీకి మరో అవకాశం దక్కేందుకు కారణమయిందన్నారు. అమరావతి, పోలవరంతో పాటు విభజన సమస్యలన్నీ పరిష్కరించుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేసేలా ప్రయత్నించాలని ఆయన కోరారు.

## ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల: వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, ప్రకృతి వైపరీత్యాల సంభవానికి ముందే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జగిత్యాల అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వివిధ జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ వరదలు, భారీ వర్షాల వలన ప్రమాదాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలన్నారు. గత అనుభవాలను ద్రుష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రణాళికలో సిద్ధం చేసుకోవాలని అన్నారు..గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ దిశగా అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, రోగాలు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగు నీటి క్లోరినేషన్ నిర్వహించాలని తెలిపారు. చేరువులు, కుంటలు పొంగి పొరలే అవకాశం ఉన్నందున ప్రజల రవాణకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు పి.మధుసూదన్, ఎన్. ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాస్, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.


## వరద నష్టం జరుగకుండా చర్యలు

**జయశంకర్ భూపాలపల్లి:** మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసి ఘణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఏటా ముంపుకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలని తెలిపారు. మోరంచవాగులో వెంటనే పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. మోరంచవాగును శుభ్రపరచాలని అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని వారం రోజులలోగా పనులు ప్రారంభించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములను దొచుకున్న మాజీ సీఎస్

**విశాఖపట్నం:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో కోట్ల రూపాయల విలువ చేసే వందల ఎకరాల అసైన్డ్ భూములను... మాజీ ప్రభుత్వ కార్యదర్శి జవహార్ రెడ్డి దోచుకున్నారని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. భూములకు సంబంధించిన విలువైన పత్రాలు మాయం కాకుండా విశాఖ జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ కార్యాలయాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రమాలపై విచారణ జరిపించి నేరస్తులను కఠినంగా శిక్షించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. జగన్ చేసిన అరాచకాలు నచ్చకే కూటమికి పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారని చెప్పారు.

# రక్తదానం ఆరోగ్యకరం....




అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న "ప్రపంచ రక్త దాతల దినోత్సవము"ను ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచు కునేందుకు 2005లో ఈ కార్యక్రమం ప్రారంభ మయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి - A, B, AB, O అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. గ్రూప్ రక్తం కలిగిన వారిని "విశ్వదాత" అని, గ్రూపుల రక్తం కలిగినవారిని "విశ్వ గ్రహీత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధిగ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# ఆదరణ కరువైన అపురూప దేవాలయం...

భారతీయ ప్రాచీన సంస్కృతికి, హైందవ సనా తన సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచి, ప్రధానంగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రైమూర్త్య నిలయమై, వరదాయినియై, భక్తి ముక్తి ప్రదాయినియై, పరమ పావనియైన పవిత్ర గోదావరినదీ తీరాన వెలసి, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యత సంతరించుకుని, హిందూ ముస్లిం మత సామరస్యానికి అనాదిగా ప్రతీకగా, దక్షిణ కాశిగా, హరి హర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా రాష్ట్రంలో వాసికెక్కి, నిత్య భక్త జన సందడితో, నిరంతర దైవనామ స్మరణలతో విరాజిల్లుతున్న పవిత్ర తీర్థం - ప్రాచీన ధర్మపురి పుణ్య క్షేత్రం. రాష్ట్రంలోనే గాక, వేరెచ్చటనూ లేని విధంగా, ఈక్షేత్రంలో గల దేవాలయాలు, ఒక్కొక్కటి ప్రత్యేక ప్రతిపత్తిని, ప్రత్యేకతను, వైశిష్ట్యాన్ని కలిగియుండడం విశేషం. అలాంటి ఆలయాలలో అత్యంత వైశిష్ట్యాన్ని సంతరించుకుని, పౌరాణిక, చారిత్రక నేపథ్యాన్ని కలిగిన పతివ్రతా శిరోమణి అయిన సత్యవతీ దేవి ఆలయం, ఆ సాధ్వీమణి పాతివ్రత్యానికి నిలువెత్తు సాక్షిభూతంగా నిలిచిన సైకత (ఇసుక) స్థంభం, దేశంలో వేరెక్కడా లేని విధంగా శివపానవట్టం మీద నారసింహ విగ్రహం కలిగి శివకేశవాద్వైత సాంప్రదాయానికి ప్రతీకయైన ఆరుదైన విగ్రహాలు నిరాదరణ నీడలో మగ్గుతున్నాయి. ఒకనాడు మహోజ్వలంగా వెలుగొంది సనాతన హిందూ స్త్రీల ధర్మాచరణ సాంప్రదాయంలో భాగంగా, నారీలోకానికి ఆదర్శమూర్తిగా నిత్య పూజలనందుకున్న సత్యవతీ దేవి ఆదరణ కరువై, నిర్లక్ష్యానికి గురవుతున్నది. వేదవ్యాస విరచితంగా భావించబడే బ్రహ్మాండ, స్కాందాది పురాణాంతర్గతమైన ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం గ్రంథంలో సత్యవతీదేవి పాతివ్రత్య వృత్తాంతం వర్ణించబడింది. నైమిశారణ్యంలో, శౌనకాది మహర్షులకు, సూత పౌరాణికుడు వివరించిన ప్రకారం, నారద మహర్షి పృథు చక్రవర్తికి చెప్పిన విధంగా, పూర్వము సిందు దేశమును పాలించిన వీరసేనుడను రాజు ఆజ్ఞ ప్రకారం జయుడను ఆయన పురోహితుడు, యుక్త వయస్కురాలైన రాకుమారికి, సర్వలక్షణ సమన్వితుడైన రాకు మారుని వరునిగా చేయ సంకల్పించి, ఎన్నో దేశాలు తిరిగి చిత్ర పటములు తెచ్చినా, ఆమె మెచ్చకుండిన కారణంగా విసుగుచెంది, మంత్రోపాయము చేత ఒక సర్పమును బంధించి తెచ్చి, పేటికయందుంచి, కులాచార ప్రకారం, వరుని చూడకయే యుక్త సమయమున వివాహమాడమని చెప్పి, దేశము వదలి వెడలి పోయెను. వివాహ ముహూర్త సమయంలో పేటిక తెరచి, భయంకర సర్పమును గాంచి, జరిగిన మోసమును గ్రహించి, వచన బద్ధురాలై, రాకుమారి పామునే తన భర్తగా స్వీకరించెను. ఆ సర్పమును కంఠమున ఉత్తరీయము వలె ధరించి, భగవదనుగ్రహమునకై తీర్థయాత్రల కేగి, పుణ్యక్షేత్రములను తిరుగుతూ, దండకారణ్యమందలి పుణ్యభూమి యగు ధర్మపురికి ఏతెంచి, పవిత్ర గౌతమీ జలా లలో సర్పముతోకూడి స్నానమాచరించెను. తక్షణమే సర్పము దివ్య పురుషునిగా మారెను. ప్రజలందరి సంశయమును తీర్చి, పాతివ్రత్య నిరూపణకై మూడు ముష్టుల ఇసుకను పిడికిలితో పోయగా, ఆ ప్రదేశమందు సైకతము ఇసుక



స్థంభముగా మారెను. రాజకుమారి విజయ సత్యవతి యని పాతివ్రత్య మహిమకారణంగా సార్థక నామధేయురాలు కాగా, ఆ మహాసాధ్వి స్నాన మాచరించిన స్థలము సత్యవతీ కుండము అని నామాంకితయ య్యేడు. అనంతర కాలంలో, సత్యవతీ కుండములో స్నాన మాచరించి, ఆమె దర్శనం చేసుకుని, స్థానిక ఇలవేలుపైన శ్రీనృసింహుని మందిరానికి వెళితే, ఒక్కొక్క పాదమున ఒక్కొక్క అశ్వమేద యజ్ఞ ఫలం లభించునట్లు వరములు పొందెనని స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఇక చారిత్రిక అంశానికొస్తే స్థానిక ఓరియంటల్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రాచార్యులు, చారిత్రక పరిశోధకులు, బహుభాషావేత్త డాక్టర్ సంగనభట్ల నర్సయ్య చారిత్రిక పరిశోధనల ఫలితంగా ఇది అపురూపమైన హరిహరనాథ ఆలయంగా భావించబడుతున్నది. శివ, కేశవులకు అభేదాన్ని పాటించే హరి హర క్షేత్రంలోని ఈఆలయంలో భారతదేశంలో వేరెచ్చటనూ కానరాని విధంగా పానవట్టం మీద నార సింహుని విగ్రహం ఉండడం విశేషం. 11వ శతాబ్దికి చెందిన ఈ ఆలయం మొదట శివాలయమని, తరువాత నారసింహాలయమని, ప్రస్తుతం సత్యవతి అల యమని డాక్టర్ నర్సయ్య పరిశోధన ద్వారా తేల్చి చెప్పారు. ఇక్కడి స్తంభం చాళుక్యుల కాలంనాటి విజయస్థంభమని పేర్కొన్నారు. ఆరు అడుగుల ఎత్తుగా వితర్ధిక కట్టి, దానిపై ఆలయం నిర్మితమైంది. ఆలయ గర్భంనుండి కప్పును చీల్చుకుని అత్యంత ఎత్తుగా నిలిచిన స్థంభమునానుకునే పానవట్టం, దానిపై లింగం స్థానంలో నరసింహుని విగ్రహం ఉంది. దీని పక్కగా పడగ నీడలో లక్ష్మీనారాయణ విగ్రహం ఉంది. కుడిపక్కన నూనె కారుతున్నంత నునుపుగా అమ్మవారి విగ్రహం ఉంది. ఆళ్వారుల విగ్రహాలూ ఉన్నాయి. ఆలయ ప్రవేశంలో రెండు ఆంజనేయస్వామి విగ్రహాలు ఎదురెదురుగా ఉన్నాయి. ద్వారబంధంపై శేషసాయి విష్ణుమూర్తి విగ్రహముంది. ఇంతటి ప్రాధాన్యతను కలిగిన సత్యవతీ ఆలయం తదంతర్గత ఇసుకస్థంభం, ఆలయంలోని అరుదైన విగ్రహాలు ప్రస్తుతం ఆదరణలేక శిథి లావస్థకు చేరుకున్నాయి. బ్రహ్మపుష్కరిణికి ఎత్తయిన ప్రదేశంలోగల సత్యవతీ ఆలయాన్ని ఇటీవల తాజా మాజీ స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ ఫలితంగా, రాష్ట్ర దేవాదాయ శాఖ స్వాధీన పరుచుకుని, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి అనుబంధంగా జేసి ప్రత్యేక నిధులతో, క్షేత్ర ప్రాధాన్యతను ఇనుమడింప జేస్తూ సనాతన ఆలయాలను పునరుద్ధరించే చర్యలు గైకొనే చర్యలకు శ్రీకారం చుట్టారు. 20లక్షల ప్రత్యేక నిధులతో పునర్నిర్మాణ పనులు మంజూరి అయి టెండర్లు పిలిచే దశకు చేరుకుంది. దేవాదాయ శాఖ పక్షాన ప్రత్యేక నిధులతో, ఆలయ జీర్ణోద్ధరణ పనులను వెనువెంటనే చేపట్టే చర్యలు తీసుకోవాలని నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికై, రాష్ట్ర ప్రభుత్వ విప్ గా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్థానికులు ముక్త కంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు. వివాహ ముహూర్త సమయంలో పేటిక తెరచి, భయంకర సర్పమును గాంచి, జరిగిన మోసమును గ్రహించి, వచన బద్ధురాలై, రాకుమారి పామునే తన భర్తగా స్వీకరించెను. ఆ సర్పమును కంఠమున ఉత్తరీయము వలె ధరించి, భగవదనుగ్రహమునకై తీర్థయాత్రల కేగి, పుణ్యక్షేత్రములను తిరుగుతూ, దండకారణ్యమందలి పుణ్యభూమి యగు ధర్మపురికి ఏతెంచి, పవిత్ర గౌతమీ జలా లలో సర్పముతోకూడి స్నానమాచరించెను. తక్షణమే సర్పము దివ్య పురుషునిగా మారెను. అనంతర కాలంలో, సత్యవతీ కుండములో స్నాన మాచరించి, ఆమె దర్శనం చేసుకుని, స్థానిక ఇలవేలుపైన శ్రీనృసింహుని మందిరానికి వెళితే, ఒక్కొక్క పాదమున ఒక్కొక్క అశ్వమేద యజ్ఞ ఫలం లభించునట్లు వరములు పొందెనని స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

# మార్స్ పై మన పట్టణాల పేర్లు.....



అంగారకుడి గ్రహంపై గతంలో ఎప్పుడూ గుర్తించని మూడు బిలాలను అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ (పిఆర్ఎల్ ) శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ క్రేటర్‌లకు మాజీ పిఆర్ఎల్ డైరెక్టర్ మరియు రెండు చిన్న భారతీయ పట్టణాల పేర్లు పెట్టడానికి ఇంటర్నేషనల్ ఆస్ట్రోనామికల్ యూనియన్ ఆమోదించింది. దీంతో అంగారకుడిపై ఉన్న థార్సిస్ అగ్నిపర్వత ప్రాంతంలోని ఉన్న మూడు క్రేటర్లను అధికారికంగా లాల్, క్రేటర్, హిల్సా క్రేటర్లుగా పేర్లు పెట్టారు. మొత్తం లావతో కప్పబడి ఉన్న క్రేటర్ కు 1972 నుంచి 1983 వరకు ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ (పిఆర్ఎల్) చీఫ్‌గా ఉన్న భారతీయ భూభౌతిక శాస్త్రవేత్త, మాజీ డైరెక్టర్ ప్రొ. దేవేంద్ర లాల్ గౌరవార్థం "లాల్ క్రేటర్"గా పేరు పెట్టారు. లాల్ క్రేటర్‌కి తూర్పు అంచున 10 కి.మీ వెడల్పు ఉన్న బిలానికి "ముర్సన్ క్రేటర్"గా నామకరణం చేయగా, లాల్ క్రేటర్ యొక్క పశ్చిమ అంచున ఉన్న మరో 10 కి.మీ వెడల్పు గల బిలం "హిల్సా క్రేటర్" అని నామకరణం చేశారు. ముర్సన్ పట్టణం ఉత్తర్ ప్రదేశ్‌లో, హిల్సా పట్టణం బీహార్‌లో ఉన్నవి.

# ఎం జరిగిందో దేవుడికే తెలుసు

## - పార్టీ ప్రతిష్ట పెంచేల అడుగులేయండి

**తాడేపల్లి:** కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నాడు పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలనుద్దేశించి మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో ఎప్పుడూ చేయలేని విధంగా మంచి పరిపాలన అందించాం. మేనిఫెస్టోలో 99శాతం హామీలు అమలు చేశాం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ ఇలా ఎవ్వరూ చేయలేదు. చాలా చిత్తశుద్ధితో పనిచేసి, మేనిఫెస్టోను అమలు చేశాం. ఏ నెలలో ఏం ఇవ్వబోతున్నామో క్యాలెండర్ ప్రకటించి మరీ అమలు చేశాం. ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థలను దారుణంగా దెబ్బతీసిన కోవిడ్ లాంటి సంక్షోభాలు ఉన్నప్పటికీ, ఆ సవాళ్లను అధిగమించి ప్రజలకు మంచి చేశాం. విద్య,వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ఎప్పుడూ చూడని సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రజల ఇంటివద్దకే పరిపాలనను తీసుకెళ్లాం. అవినీతికి చోటులేకుండా, వివక్ష చూపకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలుఅమలు చేశాం. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందించాం. విద్యారంగంలో మనం తీసుకొచ్చిన సంస్కరణలతో పేదరిక నిర్మూనలదిశగా అడుగులు వేశాం. భవిష్యత్తు తరాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టేందుకు ఇంగ్లిషు మీడియం, టోఫెల్, ఆరో తరగతి నుంచి డిజిటల్ టీవీలు, ఎనిమిదో తరగతి నుంచి ట్యాబులు అందించాం. ఐబీ సిలబస్ని కూడా తీసుకు వచ్చాం. ప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను విద్యార్థులకు అందించాం. నాణ్యమైన విద్యాను శాశ్వతంగా అందించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించేదిశగా ఐదేళ్లలో అడుగులు వేశాం. సోషల్ ఇంజినీరింగ్లో భాగంగా ఎప్పుడూ చూడవిధంగా వివిధ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశాలు కల్పించాం. ఇన్ని గణనీయమైన మార్పులు తీసుకువచ్చినప్పటికీ ఎన్నికల ఫలితాలు ఇలా వచ్చాయంటే చాలా ఆశ్చర్యమేస్తోంది. శకుని పాచికలు మాదిరిగా ఈ ఎన్నికలు ఫలితాలు వచ్చాయనిపిస్తోంది ఏం జరిగిందో దేవుడికే తెలియాలని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలోకూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చినప్పుడు అసెంబ్లీ సాక్షిగా టీడీపీ మద్దతు పలికింది. అమెరికా, యూరప్ దేశాల్లో అనుసరిస్తున్న మంచి విధానాలన్నీ ఇందులో ఉన్నాయని సభ సాక్షిగా ప్రశంసలు కురిపించింది. కాని, సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను ఒక భూతంలా చూపి? టీడీపీ, కూటమి పార్టీలు విషప్రచారం చేశాయి. నిజంగా ఈ చట్టాన్ని తీసుకురావాలంటే.. అంత సులభమైన విషయం కాదు. వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేలమంది సర్వేయర్లను నియమించడం వల్లే సాధ్యపడే పరిస్థితులు వచ్చాయి.భూమి కొనాలన్నా, అమ్మాలన్నా.. మోసాలకు ఎలాంటి ఆస్కారం లేని పరిస్థితులు ఈ చట్టంవల్ల వస్తాయి.చరిత్రలో తొలిసారిగా భూ పత్రాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది. ఈ పత్రాల విషయంలోతప్పులు జరిగితే? సదరు వ్యక్తికి ప్రభుత్వమే పరిహారం ఇస్తుంది.టీడీపీ వాళ్లు మద్దతు పలికిన చట్టాన్ని ఇప్పుడు వాళ్లే తీసేస్తామంటున్నారు. వారి చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీనిబట్టే తెలుస్తుంది.

వైయస్సార్సీపీని నమ్మకుని కొన్ని కోట్ల కుటుంబాలు ఉన్నాయి. కొన్ని లక్షలమంది కార్యకర్తలు ఈ పార్టీపై ఆధారపడి ఉన్నారు. కొన్ని వేలమంది నాయకులు పార్టీలో ఉన్నారు. అనుకున్న లక్ష్యాల దిశగా పార్టీ ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో మనకు 40శాతం ఓట్లు వచ్చాయి. గడచిన ఎన్నికలతో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయి. రానున్న రోజుల్లో ఈ 10శాతం ప్రజలే? మన పాలనకు, ఇప్పటి ప్రభుత్వం పాలనకు తేడాను గుర్తిస్తారనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయి. ప్రతి ఇంట్లోకూడా మన ప్రభుత్వం చేసిన మంచి ఉంది.ఎట్టి పరిస్థితుల్లో మనలో ధైర్యం సన్నగిల్లకూడదు.


-మనం ధైర్యంగా ఉండి ప్రజల తరఫున పోరాటంచేయాలి. 2019-24 మధ్య ప్రభుత్వం ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు మన పరిపాలనాకాలం ముగిసిందో తెలియదు. ఈసారికూడా అంతే. ఐదేళ్లు ఇట్టేగడిచిపోతాయి. లోక్సభలో పార్టీ నాయకుడిగా మిథన్ రెడ్డి వ్యవహరిస్తారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా వై.వి.సుబ్బారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తారు. అందరికీ నేను అందుబాటులో ఉంటాను. ఎంపీలంతా కలిసి కూర్చుని చర్చించుకుని ఆ మేరకు అడుగులు ముందుకేయాలి. పార్టీపరంగా వ్యవహరించాల్సిన అంశాలను పరస్పరం చర్చించుకుని, నిర్ణయాలు తీసుకోండి. ఎంపీలుగా మీరు వేసే ప్రతి అడుగూ పార్టీ ప్రతిష్టను పెంచేదిగా ఉండాలి.మన పార్టీకి ఒక సిద్ధాంతం, గుర్తింపు ఉన్నాయి. పార్టీకోసం మీరు కష్టపడండి. పార్టీ మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటుందని అన్నారు.

# కువైట్ ప్రమాదంపై కేరళ కేబినేట్ కీలక నిర్ణయాలు



**తిరువనంతపురం :** కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన మలయాళీల కుటుంబ సభ్యులకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు కేరళ కేబినేట్ ప్రకటించింది. అలాగే గాయపడిన మలయాళీలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెల్లించాలని గురువారం జరిగిన ప్రత్యేక మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. గాయపడిన మలయాళీలకు చికిత్స అందించడం, మృతదేహాలను స్వదేశానికి తరలించడం వంటి కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ అత్యవసరంగా కువైట్ వెళ్లనున్నారని పేర్కొంది. ఆమెతో పాటు రాష్ట్ర మిషన్ డైరెక్టర్ (ఎన్‌హెచ్ఎం) జీవన్‌బాబు వెళ్లనున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త యూసఫలి, ప్రముఖ ప్రవాస వ్యాపారి రవి పిళ్లై ముఖ్యమంత్రిని సంప్రదించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి వరుసగా రూ.5 లక్షలు, రూ.2 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. నోర్కా ద్వారా ఈ సహాయం అందించబడుతుంది. దీంతో ఒక్కో కుటుంబానికి రూ.12 లక్షల సాయం అందనుంది. కువైట్‌లో అగ్నిప్రమాదంలో మృతులకు కేబినెట్ సంతాపం తెలిపింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం 19 మంది మలయాళీలు మరణించినట్లు తెలుస్తోందని కేబినేట్ పేర్కొంది. బాధితులకు అన్ని విధాలా ఆదుకునేందుకు నోర్కా ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రుల చొరవతో ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొంది. హెల్ప్ డెస్క్ మరియు గ్లోబల్ కాంటాక్ట్ సెంటర్ 24 గంటలూ అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. కువైట్‌లో కేంద్ర ప్రభుత్వ జోక్యాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొంది. ఢిల్లీలోని కేరళ ప్రతినిధి ప్రొఫెసర్ కేవీ థామస్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో నిరంతరం టచ్‌లో ఉన్నారని తెలిపింది.

# మరోసారి మనస్సులు గెల్చుకున్న మాజీ సీఎం నవీన్ పట్నాయక్....



ఒడిషా నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్ రఘుబర్ దాస్ మోహన్ మాఝీ చేత సీఎంగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఫస్ట్ టైమ్ ఒడిషాలో అధికారం కైవసం చేసుకోవడంతో ఈ వేడుకను బీజేపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర బీజేపీ ప్రముఖులు హాజరయ్యారు. అయితే, మోహన్ మాఝీ ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమంలో బిజు జనతాదళ్ చీఫ్, ఆ రాష్ట మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సెంటర్ ఆఫ్ ది అట్రాక్షన్‌గా నిలిచారు.ఇటీవల జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతాదళ్ పార్టీ ఓటమి పాలైన విషయం తెలిసిందే. వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించిన బిజు జనతాదళ్‌ను ఈ సారి బీజేపీ ఓడించి అధికారాన్ని చేజిక్కించుకుంది. దీంతో గత 15 సంవత్సరాలుగా ఒడిషా సీఎంగా కొనసాగుతోన్న నవీన్ పట్నాయక్ పదవి కోల్పోవాల్సి వచ్చింది. అంతేకాకుండా నవీన్ పట్నాయక్ టార్గెట్‌గా బీజేపీ అగ్రనేతలు ఎన్నికలు ప్రచారంలో విమర్శలు గుప్పించారు. అయితే, ఎన్నికల్లో ఓటమి, బీజేపీ నేతలు తనను విమర్శించిన వాటిని మనసులో పెట్టుకోకుండా బీజేపీ ఆహ్వానించగానే మోహన్ మాఝీ ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమానికి నవీన్ పట్నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హుషారుగా కనిపించిన నవీన్ పట్నాయక్ పలువురు బీజేపీ నేతలతో సరదాగా గడిపారు. దీంతో బీజేపీ నేతల కంటే నవీన్ పట్నాయకే ఈ ప్రోగామ్‌లో ఎక్కువగా హైలెట్ అయ్యారు. మృదుస్వభావి అని పేరున్న నవీన్ పట్నాయక్ తనను అలా అనడానికి కారణమేంటో మరోసారి నిరూపించుకున్నారు.


# అక్రమ తుపాకీ కేసులో బైడెన్ కుమారుడిని దోషిగా నిర్ధారించిన కోర్టు



న్యూయార్క్ : అక్రమంగా తుపాకీని కలిగి ఉన్నాడన్న ఆరోపణలకు సంబంధించిన మూడు కేసుల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌ను కోర్టు దోషిగా నిర్ధారించింది. అయితే అతనికి విధించే శిక్షను ఇంకా ప్రకటించలేదు. సాధారణంగా దోషిగా నిర్ధారించిన 120 రోజుల్లో నిందితుడికి శిక్ష విధిస్తారు.

ఒక దేశ అధ్యక్షుడి కుమారుడికి కేసులో శిక్ష పడటం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి. మారణాయుధం కొనేటప్పుడు తన దగ్గర ఉన్న మాదకద్రవ్యం గురించి అబద్ధం చెప్పాడని హంటర్ బైడెన్‌పై మొదటి అభియోగం. ఈ కేసులో అతడు 10 ఏండ్ల పాటు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే రెండో కేసులో ఐదేండ్లు, మూడో కేసులో మరో పదేండ్లు శిక్ష పడవచ్చు. అయితే న్యాయస్థానం ఇచ్చే ఏ తీర్పునైనా అంగీకరిస్తానని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని జో బైడెన్ పేర్కొన్నారు.

# బోటు మునిగి 80మందికి పైగా మృతి



కాంగోలో బుధవారం జరిగిన బోటు ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న 80మందికి పైగా మరణించారని కాంగో అధ్యక్షుడు ఫెలిక్స్ షిస్కెడి తెలిపారు. క్వా నదిలో జరిగిన ఈ ప్రమాదంపై దర్యాప్తు జరపాల్సిందిగా అధ్యక్షుడు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మరణించిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియచేశారు. బాధితులకు అవసరమైన సాయాన్ని అందించాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. కాంగోలో ఇలాంటి బోటు ప్రమాదాలు చాలా సర్వ సాధారణం. సామర్థ్యానికి మించి బోటులో ప్రయాణించడం అక్కడ తరచుగా జరుగుతూ వుంటుంది. ఆ దేశంలో తారు రోడ్లు చాలా తక్కువ. ఎక్కడికెళ్ళాలన్నా నదుల్లో ప్రయాణించాల్సిందే.

# పర్యావరణహిత పవనశక్తిని ఒడిసిపడదాం!

ప్రపంచాన్ని నడిపేది శక్తి. మనిషి మనుగడకు పునాది ఇంధనం. మానవ పరిణామ క్రమంలో మనిషికి దొరికిన అమూల్య ఆస్తి శక్తి వనరుల ఆవిష్కరణలు, వినియోగాలు మాత్రమే అని తెలుసుకోవాలి. నాటి రాతి యుగం నుంచి నుంచి నేటి కృత్రిమ మేధ యుగం వరకు మానవ సమాజం తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధనాలను ప్రధానంగా వినియోగిస్తున్నాడు. శిలాజ ఇంధనాలను పరిమితులకు మించి వాడడంతో పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకొని భవిష్యత్తు ప్రాణికోటి ఆరోగ్యాన్ని, మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సాంప్రదాయ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ సాంప్రదాయేతర పర్యావరణ హిత "హరిత శక్తి లేదా గ్రీన్ ఎనర్జీ" ప్రత్యామ్నాయాలను అన్వేషించడం తప్పనిసరి అవుతున్నది. పునరుత్పాదక పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీ వనరులుగా సౌరశక్తి, పవన శక్తి, హైడ్రో ఎనర్జీ, జియోథర్మల్ ఎనర్జీ, బయోమాస్, అలల శక్తి, హైడ్రోజన్ ఎనర్జీ, బయోడిజిల్, బయోఎనర్జీ లాంటివి గుర్తించబడి బహుళ ప్రయోజనకారులుగా నిలుస్తున్నాయి. రేపటి తరం సుఖ ఆరోగ్యకర జీవన విధానాలకు పునాదులుగా మారుతున్న ఇలాంటి పునరుత్పాదక శక్తి వనరులను వాడుకోవడం నేడు తప్పనిసరి అవుతున్నది. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌరశక్తితో పాటు "పవన శక్తి లేదా విండ్ ఎనర్జీ" కూడా ముఖ్యమైనది. భూ కాలుష్య నివారణకు ఉపకరించే సుస్థిర పవన శక్తి ఉత్పత్తి, వినియోగాల ప్రాధాన్యాల పట్ల అవగాహన కల్పించడం, పవన శక్తిని ఒడిసి పట్టే శాస్త్రసాంకేతిక దారులు వెతకడం లాంటి లక్ష్యాలతో 2007 నుంచి ప్రతి ఏటా 15 జూన్‌న "ప్రపంచ పవన (శక్తి) దినం లేదా గ్లోబల్ విండ్ (ఎనర్జీ) డే" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. పవన శక్తి వినియోగంతో కార్బన్ ఉద్గారాలు తగ్గడం, శిలాజ ఇంధనాల వినియోగం తగ్గడం, గాలి కాలుష్యం కట్టడి కావడం, భూగ్రహాన్ని కాలుష్య కోరల్లోంచి రక్షించడం, ఆర్థికాభివృద్ధికి ఊతం, ఉద్యోగ ఉపాధుల కల్పన, విప్లవాత్మక శక్తి ఆలోచనలకు బీజాలు వేయడం మొదలగునవి జరుగుతాయని గమనించాలి. పవన శక్తి వినియోగం 1వ శతాబ్ద కాలం నుంచే ప్రారంభమైందని, విండ్ మిల్స్ వాడడం, సంగీత వాయిద్యాలు వాయించడం, నీటి పంపులు వాడడం లాంటివి జరిగినప్పటికీ 1887లో "ప్రొఫెసర్ జేమ్స్ బ్లిత్" కృషితో తొలిసారి విండ్ టర్బైన్స్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేయడంతో పవన శక్తి వినియోగం, ఉత్పత్తి రంగాలకు నాటి నుంచి ఊపు వచ్చింది. 2050 నాటికి ప్రపంచ మానవాళి 90 శాతం వరకు పునరుత్పాదక శక్తి వనరులను వినియోగిస్తారని, వీటిలో సౌర శక్తి, పవన శక్తి వనరులు మాత్రమే 70 శాతం వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. 2009 - 20 మధ్య పవన శక్తి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి 715 శాతం వరకు పెరగడం ఆహ్వానించదగిన పరిణామంగా భావిస్తున్నాం. ప్రతి ఏడాది 15 జూన్‌న నిర్వహిస్తున్న 'ప్రపంచ పవన దినం-2024' నినాదంగా "పవన శక్తి వినియోగం పట్ల పౌరసమాజాన్ని జాగ్రుత పరచడం, ప్రపంచ సకారాత్మక మార్పుకు పవన శక్తితో పునాదులు వేయడం" అనబడే థీమ్‌ను తీసుకొని ప్రచారం చేస్తున్నారు. గాలిలో దాగిన గతి శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడమే పవన శక్తి ప్రాధాన్యంగా భావించాలి. నేడు ఎత్తైన నేలలపై, సముద్ర ఉపరితలాలపై నుంచి పవనశక్తిని ఒడిసి పడుతున్నాను. గృహ, వాణిజ్య, వ్యవసాయ రంగాల్లో పవన శక్తిని విరివిగా వాడడం జరుగుతోంది. పవన శక్తి వినియోగంతో గ్రీన్ హౌజ్ వాయువులు విడుదల కానందున భూతాప కట్టడికి ఇది వినియోగపడుతున్నది. డెన్మార్క్‌ను 'కంట్రా ఆఫ్ విండ్' అని పిలిచినప్పటికీ ప్రపంచ దేశాల్లో అత్యధికంగా చైనాలో 237 జిడబ్ల్యూ పవనశక్తి ఉత్పత్తి అయినప్పటికీ 2వ స్థానంలో యూఎస్, 3వ స్థానంలో జర్మనీలు ఉండగా తర్వాత 4వ స్థానంలో నిలబడి 900లకు పైగా పవన విద్యుత్ ప్లాంట్లతో ఇండియా 45.89 జిడబ్ల్యూ విద్యుత్తును సాలీనా ఉత్పత్తి చేస్తున్నది. 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక శక్తి వనరులను వాడాలని, అదే జరిగితే 2070 నాటికి భారత లక్ష్యమైన 'జీరో ఉద్గార' స్థాయికి చేరుతుందని గమనించాలి. భారతంలో 7,600 కిమీ సముద్ర తీరం ద్వారా 'నేషనల్ విండ్-సోలార్ హైబ్రిడ్ పాలసీ, 2018' చొరవతో పవన శక్తి ఉత్పత్తి ఊపందుకుంది. నేడు ఇండియాలో తమిళనాడు రాష్ట్రం పవనశక్తి ఉత్పత్తిలో ముందంజలో ఉంది. 2024లో పవనశక్తి ఉత్పత్తి రంగంలో 1,744 మెగావాట్లతో గుజరాత్, 724 మెగా వాట్లతో కర్నాటక, 586 మెగా వాట్లతో తమిళనాడు ముందు వరుసలో ఉన్నాయి. 2022లో నిర్వహించిన 'కోప్27' సదస్సులో కూడా పవన శక్తి ఉత్పత్తి పట్ల దేశాలకు దిశ నిర్దేశం చేయడం చూసాం. సాంప్రదాయేతర పునరుత్పాదక శక్తి వనరుల ఉత్పత్తి, వినియోగాలను పెంచడం వల్ల మాత్రమే శిలాజ ఇంధనాల వినియోగం, కాలుష్యాలు తగ్గుతాయని తెలుసుకొని "గ్రీన్ ఎనర్జీ" వాడకానికి పట్టం కడదాం, భూగృహాన్ని నివాసయోగ్య గ్రహంగా నిలుపుకుందాం. నేటి జాగ్రత్తలు రేపటి తర ప్రాణాలు, ఆరోగ్యాలను నిలుపుతాయని తెలుసుకుందాం, చేతులు కాలక ముందే ఆకులు పట్టుకుందాం.

సాంప్రదాయ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ సాంప్రదాయేతర పర్యావరణ హిత "హరిత శక్తి లేదా గ్రీన్ ఎనర్జీ" ప్రత్యామ్నాయాలను అన్వేషించడం తప్పనిసరి అవుతున్నది. పునరుత్పాదక పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీ వనరులుగా సౌరశక్తి, పవన శక్తి, హైడ్రో ఎనర్జీ, జియోథర్మల్ ఎనర్జీ, బయోమాస్, అలల శక్తి, హైడ్రోజన్ ఎనర్జీ, బయోడిజిల్, బయోఎనర్జీ లాంటివి గుర్తించబడి బహుళ ప్రయోజనకారులుగా నిలుస్తున్నాయి.

పవన శక్తి వినియోగంతో గ్రీన్ హౌజ్ వాయువులు విడుదల కానందున భూతాప కట్టడికి ఇది వినియోగపడుతున్నది. డెన్మార్క్‌ను 'కంట్రా ఆఫ్ విండ్' అని పిలిచినప్పటికీ ప్రపంచ దేశాల్లో అత్యధికంగా చైనాలో 237 జిడబ్ల్యూ పవనశక్తి ఉత్పత్తి అయినప్పటికీ 2వ స్థానంలో యూఎస్, 3వ స్థానంలో జర్మనీలు ఉండగా తర్వాత 4వ స్థానంలో నిలబడి 900లకు పైగా పవన విద్యుత్ ప్లాంట్లతో ఇండియా 45.89 జిడబ్ల్యూ విద్యుత్తును సాలీనా ఉత్పత్తి చేస్తున్నది.

# ఈ ఒక్క కషాయం తాగితే దగ్గు, జలుబు ఇట్టే మాయం..!



సాధారణంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు దగ్గు, జలుబుతో చాలా మంది ఇబ్బంది పడతారు. ఈ సమస్య పిల్లలతో పాటు పెద్దలను కూడా ప్రభావితం చేస్తాయి. అయితే జలుబు లేదా దగ్గు రాగానే మనం మెడికల్ షాపులకి పరుగులు తీస్తాం. ఇప్పుడు నేను చెప్పే చిట్కాలు పాటిస్తే మెడికల్ షాపుకి వెళ్లి మందులు తీసుకోవాల్సిన అవసరం లేకుండా ఈ సమస్యలకు ఇంట్లో చిట్కాలతోనే బై బై చెప్పేయవచ్చు. జలుబు దగ్గు సమయంలో కషాయం తాగితే మంచి ఫలితం ఉంటుంది. అదేవిధంగా నివారణిగా కషాయం చాలా బాగా పనిచేస్తుంది. అయితే దీనిని కష్టపడకుండా ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. కషాయం ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఒక అర చెంచా పసుపు పొడి, అర చెంచా అల్లం పొడి లేదా అర చెంచా పచ్చి అల్లం, లవంగాల పొడి, అర స్పూన్ దాల్చిన చెక్క పొడులను కలిపి ఈ మిశ్రమంలో కాస్త నీళ్లు పోసి ఐదు నిమిషాలు మరిగించాలి. ఈ తర్వాత స్టౌ ఆఫ్ చేసి అందులో కాస్త నిమ్మరసం, ఒక చెంచా తేనె కలిపి దీన్ని రోజుకు రెండు సార్లు తాగితే దగ్గు, జలుబు మాయం అవుతుంది. కషాయాలను తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. సాధారణ జలుబు, దగ్గు కోసం వీటిని ప్రయత్నించవచ్చు. కచ్చితంగా కషాయం మంచి ఫలితాలను ఇస్తుంది.

పసుపు: పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లతో పోరాడటానికి.. ఇది దగ్గు, జలుబును తగ్గించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది. అల్లం: జలుబు, దగ్గు సమస్యలకు అల్లం దివ్యౌషధం. అల్లం మనం గృహ అవసరాలకు వాడుతుంటారు. అల్లం గొంతు నొప్పి విపరీతమైన చికాకు కలిగించే దగ్గును తగ్గిస్తుంది. వర్షాకాలంలో క్రమం తప్పకుండా అల్లం వాడకం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.నిమ్మరసం: నిమ్మరసంలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది. దగ్గు, జలుబును నివారించడంలో కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. దాల్చిన చెక్క పొడి: సాధారణంగా కొంతమందికి దాల్చిన చెక్క వాసన అస్సలు నచ్చదు. కానీ దాల్చిన చెక్క పొడి గొంతు నొప్పి నివారించడంలో చాలా బాగా సహాయపడుతుంది.

# ఈ ఆహారం మరణ ప్రమాదాన్ని తగ్గిస్తుందా...



ఆరోగ్యంగా ఉండటానికి, బరువు తగ్గడానికి ప్రజలు వివిధ రకాల ఆహారాలను తింటూ ఉంటారు. కానీ ఆరోగ్యంతో పాటు, మీరు మీ ఆహారంలో కొన్ని ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవాలి.ఎకో-ఫ్రెండ్లీ డైట్‌ని అనుసరించే వ్యక్తులు అకాల మరణానికి గురయ్యే అవకాశం మూడింట ఒక వంతు తక్కువగా ఉంటుందని నిపుణులు ఉటంకిస్తున్నారని డైలీ మెయిల్ పేర్కొంది. అంతే కాదు, క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల ప్రమాదం కూడా ఈ వ్యక్తులలో తక్కువగా ఉంటుంది. ఐదు సంవత్సరాల క్రితం ది లాన్సెట్‌లో ప్రచురించిన 'ప్లానెటరీ హెల్త్ డైట్' అనేది మొక్క, తేలికపాటి మాంసం ఆధారిత ఆహారం అని తెలిపారు. ఇది వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ మార్పుల పై వ్యవసాయం ప్రభావాన్ని తగ్గించడానికి రూపొందించారు.

హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 30 ఏళ్లలో 2 లక్షల మందికి పైగా పరిశోధనలు చేశారు. ఈ వ్యక్తుల ఆహారం ప్లానెటరీ హెల్త్ డైట్‌కి ఎంత సారూప్యంగా ఉందో పరిశోధకులు గమనించారు. ఈ ఆహారంలో కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, జున్ను, పెరుగు వంటి పాల ఉత్పత్తులు, చికెన్ కి సంబంధించిన ఇతర ఆహారాలు ఉంటాయి. ఈ 30 ఏళ్ల పరిశోధనలో 54,536 మరణాలు నమోదయ్యాయని, అందులో 14,600 మందికి పైగా మరణాలు క్యాన్సర్‌తోనూ, 13,700 మందికి పైగా గుండె జబ్బుల కారణంగానూ సంభవించాయని పరిశోధకులు గుర్తించారు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం వారి ఆహారాన్ని అనుసరించే వ్యక్తులలో 10 శాతం మంది మిగిలిన వారి కంటే అకాల మరణానికి మూడింట ఒక వంతు తక్కువ ప్రమాదం కలిగి ఉన్నారు. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో వ్రాస్తూ పరిశోధకులు ఈ మొక్కలు, తేలికపాటి మాంసం ఆహారం ప్రజలకు మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మంచిదని చెప్పారు. దీన్ని అనుసరించడం ద్వారా సగటు ఆహారంతో పోలిస్తే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల పరిమాణం 29 శాతం తగ్గుతుంది. నేషనల్ హెల్త్ సర్వీస్ ప్రకారం రెడ్ మీట్‌ను ఆహారంలో చేర్చవచ్చు. ఇవి ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్ల గొప్ప మూలం. అయితే వీటిని 90 గ్రాముల కంటే తక్కువ తీసుకుంటే పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

# లిచీ గింజలు ఆరోగ్యానికి దివ్యఫలం




వేసవిలో అందరూ ఇష్టపడే పండ్లలో లిచీ ఒకటి. లిచీ పండు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. చాలా మంది లీచీని తిని దాని గింజలను విసిరిపారేస్తుంటారు. కానీ, లిచీ గింజలను పనికి రానివిగా అనుకుంటే పొరపడినట్టే. ఎందుకంటే.. లిచ్చి మాత్రమే కాదు, దాని విత్తనాలు కూడా ఆరోగ్యానికి దివ్యౌషధం అని మీకు తెలుసా..? లిచీ విత్తనాలు కూడా ప్రయోజనకరమైనవి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. లిచీ సీడ్ సారం గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలను చూపుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. లిచీ విత్తనాల వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..లిచీ పండు విత్తనాల్లోని గుణాలు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు లీచీ సీడ్ సారం మధుమేహాన్ని నివారించడంలో సహాయపడుతుందని తేలింది. దీని సారానికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే సామర్థ్యం ఉంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడమే కాకుండా మధుమేహంతో సంబంధం ఉన్న సమస్యలను కూడా తగ్గిస్తుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచడంలో లిచి గింజలు సహాయపడతాయి. లిచీ విత్తనాలు కొలెస్ట్రాల్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడతాయి. ఇన్సులిన్ స్థాయిలను నిర్వహించడంలో లిట్చీ సీడ్ సారం ప్రయోజనకరంగా ఉంటుంది. లిచ్చి విత్తనాలు కిడ్నీ రోగులకు కూడా మేలు చేస్తాయి. అయితే, లిచీ విత్తనాలను నేరుగా తినకూడదు. ఆయుర్వేద వైద్యుల సలహా మేరకు లిచ్చి విత్తనాలను వాడండి. లీచీ సీడ్ ఎక్స్‌ట్రాక్ట్స్ బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పదార్థాలలో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, ప్రోయాంతోసైనిడిన్స్ పుష్కలంగా ఉంటాయి.

# వెల్లుల్లి నమ్మశక్యం కాని ప్రయోజనాలు..



పచ్చి వెల్లుల్లి పోషకాలకు పవర్ హౌస్ ఇందులో మన శరీరానికి కావాల్సిన న్యూట్రియన్స్, విటమిన్స్ ,మినరల్స్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. దీంతో అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి.పచ్చి వెల్లుల్లిలో రక్తనాళాలు ఆర్టెరీ బ్లాక్ ఏర్పడకుండా కాపాడుతాయి. ఇందులో సల్ఫర్ హైడ్రోజన్ గా మార్చి ఎర్ర రక్త కణాలు సల్ఫైడ్ గ్యాస్ గా మారుస్తాయి. దీంతో రక్తనాళాలు విస్తరించి బ్లడ్ ప్రెషర్ నియంత్రిస్తుంది. పచ్చివెల్లుల్లి తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థ బలపడుతుంది. అంతేకాదు శక్తి కూడా తక్షణమే పెరుగుతుంది. ఇందులో ఉండే ఫైటో కెమికల్స్ సీజనల్ వ్యాధులు రాకుండా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బలో మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పచ్చిగా తిన్నా ఉడికించి తిన్న కానీ ఇందులోని పోషకాలు మన శరీరానికి అందుతాయి. ఇందులోని విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, క్యాల్షియం, సెలీనియం మన శరీరానికి అందుతాయి. ప్రతిరోజూ వెల్లుల్లి తినడం వల్ల శరీరం డిటాక్సిఫికేషన్ కు గురవుతుంది. సమ్మేళనాలు శరీరం నుండి విషాన్ని, లోహాలను, వ్యర్థాలను తొలగిస్తాయి. రక్తంలో సీసం స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి. తలనొప్పి, అధిక రక్తపోటు వంటి లక్షణాలు రాకుండా ఉంటాయి.ఇందులోని విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, క్యాల్షియం, సెలీనియం మన శరీరానికి అందుతాయి. వెల్లులిలో యాంటీ బ్యాక్టీరియాల్ లక్షణాలు ఎక్కువ. అలాగే యాంటీ వైరల్ లక్షణాలు కూడా ఉన్నాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని అందిస్తాయి. అంటువ్యాధులను నివారిస్తాయి. దీనిలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. సాల్మొనెల్లా, ఈ. కోలి వంటి వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని అందిస్తాయి. తలనొప్పి, అధిక రక్తపోటు వంటి లక్షణాలు రాకుండా ఉంటాయి.ఇందులోని విటమిన్స్, మినరల్స్, మెగ్నీషియం, జింక్, సల్ఫర్, ఐరన్, పొటాషియం, క్యాల్షియం, సెలీనియం మన శరీరానికి అందుతాయి. వెల్లులిలో యాంటీ బ్యాక్టీరియాల్ లక్షణాలు ఎక్కువ. అలాగే యాంటీ వైరల్ లక్షణాలు కూడా ఉన్నాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి సల్ఫర్ సమ్మేళనాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని అందిస్తాయి.

# గ్రీన్ ఆపిల్ ప్రయోజనాలు.....



యాపిల్‌లో ఆరోగ్యానికి సంబంధించిన నిధి దాగి ఉంది. రోజూ యాపిల్స్ తింటే ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉంటాయి. చాలా చోట్ల రెడ్ యాపిల్ తినే ట్రెండ్ ఉంది, అయితే గ్రీన్ యాపిల్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిరూపించవచ్చు.గ్రీన్ యాపిల్‌లో కాల్షియం, ఐరన్, విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లు వంటి లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరానికి మేలు చేస్తాయి మరియు వ్యాధులను దూరం చేస్తాయి. గ్రీన్ యాపిల్‌లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

ఇది అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. విశేషమేమిటంటే గ్రీన్ యాపిల్ తీసుకోవడం ద్వారా చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గ్రీన్ యాపిల్ కాలేయానికి చాలా మంచిదని భావిస్తారు.

మీరు ప్రతిరోజూ ఉదయం 1 గ్రీన్ యాపిల్ తింటే దాని అద్భుత ఫలితాలను గమనిస్తారు. గ్రీన్ యాపిల్ పోషకాల భాండాగారం. కాల్షియం, ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం, కాపర్, ఐరన్, జింక్, విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇవి ఆరోగ్యకరమైన శరీరానికి చాలా ముఖ్యమైనవిగా పరిగణించబడతాయి. ఇది మాత్రమే కాదు, ఈ మూలకాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి.

# గ్లూకోజ్ వాటర్ తెగ తాగేస్తున్నారా...?



వేసవిలో చాలా మందికి ఒంట్లో శక్తి క్షీణించి నీరసంగా ఉంటారు. దీంతో తక్షణ శక్తి కోసం గ్లూకోజ్ వాటర్ తాగుతుంటారు. ఎండలో నుంచి ఇంటికి వచ్చిన వచ్చిన తర్వాత, గ్లూకోజ్ వాటర్ తాగితే చాలా హాయిగా అనిపిస్తుంది.గ్లూకోజ్ నీటిని తాగిన వెంటనే తక్షణ శక్తి పెరగడం సర్వ సాధారణం. దీంతో చాలా మంది గ్లూకోజ్ అతిగా వినియోగిస్తుంటారు. గ్లూకోజ్ నీరు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ దీని కారణంగా అనేక దుష్ప్రభావాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి, ఈ పానీయం అందరికీ ఉపయోగకరంగా ఉండదు. అతిగా తీసుకోవడం వల్ల అనేక సమస్యలను కలిగిస్తుంది. గ్లూకోజ్‌ని ఎవరు తీసుకుంటే ప్రమాదమో ఇక్కడ తెలుసుకుందాం.. సాధారణ లేదా తక్కువ రక్త చక్కెర స్థాయిలు ఉన్నవారు గ్లూకోజ్ నీటిని తాగవచ్చు. అయితే షుగర్ ఎక్కువగా ఉన్నవాళ్లు మాత్రం గ్లూకోజ్ వాటర్ తాగకూడదు. చక్కెర కూడా గ్లూకోజ్‌లో ఒక భాగం. అందువల్ల, బ్లడ్ షుగర్ రోగులు గ్లూకోజ్ తీసుకుంటే వారి రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. దీని వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే కొలెస్ట్రాల్ సమస్యలున్న వారుకూడా గ్లూకోజ్ వాటర్ తీసుకోకూడదు. వీరు ఎట్టిపరిస్థితుల్లోనూ గ్లూకోజ్ వాటర్‌కు దూరంగా ఉండాలి. వీరికి కూడా గ్లూకోజ్ శరీరంలో అనేక సమస్యలను సృష్టిస్తుంది. అధిక బరువున్న వ్యక్తులు గ్లూకోజ్‌ను ఎక్కువగా తీసుకోకూడదు. ఎందుకంటే అదనపు గ్లూకోజ్ శరీరంలో కొవ్వుగా మారుతుంది.


# ద్రాక్ష వర్సెస్ ఎండుద్రాక్ష..

## ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం



పండ్లు, డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. ద్రాక్ష పండు తీపి, పుల్లని రుచితో చాలా మందిని ఆకర్షిస్తుంది. ఎండుద్రాక్షను చాలా మంది ఇష్టపడే ద్రాక్షను ఎండబెట్టడం ద్వారా తయారుచేస్తారు. ఇది స్వీట్లు, తీపి వంటకాలను అలంకరించడానికి ఉపయోగిస్తారు. ద్రాక్షలో 80 శాతం నీరు ఉంటుంది. అయితే ఎండుద్రాక్షలో నీటి శాతం 15 శాతం మాత్రమే. అయితే, ప్రజలు ద్రాక్ష, ఎండుద్రాక్ష రెండింటినీ చాలా ఇష్టంగా తింటారు. అయితే ఈ పండ్లు, డ్రై ఫ్రూట్స్‌లో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..ద్రాక్ష, ఎండుద్రాక్ష రెండూ ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉన్నప్పుడు, ఏది ఎక్కువ ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది..? అంటే..

ద్రాక్ష కంటే ఎండుద్రాక్షలో క్కువ కేలరీలు ఉంటాయి. వాస్తవానికి, ద్రాక్షను ఎండబెట్టిన తర్వాత ఎండుద్రాక్ష తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో, చక్కెర, యాంటీఆక్సిడెంట్లు ఉపయోగించబడతాయి. ఇవి కేలరీల రూపంలోకి మార్చబడతాయి. అరకప్పు ద్రాక్ష పండ్లను తింటే కేవలం 30 క్యాలరీలు, అదే మోతాదులో ఎండుద్రాక్ష తింటే 250 కేలరీలు శరీరానికి అందుతాయి.





# నిహారిక కొణిదెల 'కమిటీ కుర్రోళ్ళు' మూవీ టీజర్ రిలీజ్




టాలీవుడ్ యువ నటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులుగా వస్తున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహిస్తుండగా.. నిహారిక కొణిదెల సమర్పణలో% పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు ఫస్ట్ సింగిల్ వదిలిన మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. 1990 నేపథ్యంలో స్టార్ట్ అయ్యి ప్రస్తుత జనరేషనలో యూత్ లైఫ్ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇక మూవీలో చిన్నప్పుడు జరిగిన సంఘటనలు గుర్తుచేసుకుంటూ సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంటుంది. సందీప్ సరోజ్, యస్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాధ్ వర్మ, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, శ్యామ్ కళ్యాణ్, రఘువరన్, శివ కుమార్ మట్టా, అక్షయ్ శ్రీనివాస్ రాధ్యా, తేజస్వీ రావు, టీనా శ్రావ్య, విషిక, షణ్ముఖి నాగుమంత్రి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## నెట్టింట కపుల్ సాంగ్ సూసేకి ఫీవర్.. పుష్ప ది రూల్ పాట అరుదైన ఫీట్



పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్. సుకుమార్ దర్శకత్వంలో పుష్ప ఫ్రాంఛైజీలో వస్తున్న సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్త్తున్నుడు. కాగా రీసెంట్‌గా ఈ మూవీ నుంచి కపుల్ సాంగ్ సూసేకి సాంగ్‌ను లాంఛ్ చేశారని తెలిసిందే. ఈ పాటను తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో లాంఛ్ చేయగా.. నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ పాట యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచింది. కపుల్ సాంగ్ వైబ్‌కు ఫిదా అయిపోతున్న మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్ ఇప్పటికే నెట్టింట రీల్స్ చేస్తున్నారు. మరోవైపు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మొత్తానికి విడుదలకు ముందే పుష్ప ది రూల్ మరో మ్యూజికల్ హిట్‌గా నిలిచిపోవడం పక్కా అయిపోయినట్టేనని తాజా అప్‌డేట్స్ చెబుతున్నాయి. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# దీపావళి బరిలో అజయ్ దేవగన్ 'సింగం అగైన్'




బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి సినిమాల్లో 'సింగం' సిరీస్‌కు ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవ్‌గణ్ హీరోగా వచ్చిన ఈ సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. అయితే ఈ సినిమాకు తాజాగా సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. సింగం అగైన్ అంటూ వస్తున్న ఈ సినిమాలో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, కరీనా కపూర్, అక్షయ్ కుమార్, అర్జున్ కపూర్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లు ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు లేటెస్ట్‌గా మూవీ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 12 ఏండ్ల కిందట వచ్చిన సింగం సినిమా బాలీవుడ్‌లో ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవగణ్ హీరోగా నటించిన ఈ సినిమా హిందీ బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్లగొట్టింది. నిజానికి ఇది సూర్య నటించిన యముడు సినిమాకు రీమేక్. దీనికి కొనసాగింపుగా మూడేళ్లకు సింగం రిటర్న్స్ తెరకెక్కింది. ఇది తొలిపార్టుకు మించి కలెక్షన్‌లు కొల్లగొట్టింది. ఇక అప్పటికే గోల్‌మాల్ సిరీస్‌తో రక్షిత్‌శెట్టి-అజయ్ దేవగణ్‌ల కాంబినేషన్ సూపర్ హిట్టు అనిపించుకోగా.. సింగం సిరీస్‌తో తిరుగులేని కాంబినేషన్‌లా క్రేజ్ తెచ్చుకుంది.

# మంచు విష్ణు 'కన్నప్ప' టీజర్ రిలీజ్

టాలీవుడ్ నటుడు మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప'. మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఇక ఈ టీజర్ చూస్తే.. కథ రివీల్ చేయకుండా ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగింది. అయితే ఈ సినిమాలో మొదట అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ శివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఈ సినిమా విషయానికి వస్తే.. కన్నప్ప మొదట నాస్తికుడు ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న




కన్నప్పలో మోహన్‌బాబు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ ఇతర నటీనటులు కీ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నారు.

# మళ్లీ పెరుగుతున్న బంగారం, వెండి ధరలు......



బంగారం ధరలు మరోసారి పెరిగాయి. అయితే నిన్నటి వరకు తగ్గిన వెండి ఈరోజు రూ.800 పెరిగింది. అంతర్జాతీయంగా బంగారం ధరలు చూస్తే.. స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 2,320 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ ఔన్స్ కు 29.260 డాలర్లు పలికింది. దేశీయంగా బుధవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే? బులియన్ మార్కెట్ ప్రకారం.. జూన్ 13న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,150గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.72,160 గా ఉంది. జూన్ 12న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.65,850తో విక్రయించారు. 10 గ్రాముల బంగారం ధర బుధవారంతో పోలిస్తే గురువారం రూ.300 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,310 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.72,320గా నమోదైంది.ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,160 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.72,150 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.66,810 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,880తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.65,650 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,170తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.65,650తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,170తో విక్రయిస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు పెరిగాయి. గురువారం ఓవరాల్ గా కిలో వెండి రూ.95,800గా నమోదైంది. బుధవారంతో పోలిస్తే గురువారం రూ.800 పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూ ఢిల్లీలో కిలో వెండి రూ.91,400గా ఉంది. ముంబైలో రూ.91,400, చెన్నైలో రూ.95,900 బెంగుళూరులో 90,850, హైదరాబాద్ లో రూ. 95,900 తో విక్రయిస్తున్నారు. 10 గ్రాముల బంగారం ధర బుధవారంతో పోలిస్తే గురువారం రూ.300 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,310 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.72,320గా నమోదైంది.

# ఆ పాలసీలపై రుణ సదుపాయం కల్పించాల్సిందే:

న్యూఢిల్లీ : లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్టులకు సంబంధించి బీమా నియంత్రణ సంస్థ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలవ్‌మెంట్ అథారిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది.పాలసీదారులకు నగదు అవసరాలు తీర్చుకునేందుకు సేవింగ్స్‌కు సంబంధిత బీమా ఉత్పత్తులపై ఆయా బీమా సంస్థలు విధిగా రుణసదుపాయం కల్పించాలని సూచించింది. అలాగే, పాలసీ నియమనిబంధనలను అర్థం చేసుకునేందుకు ఇచ్చే ఫ్రీలుక్ పీరియడ్‌ను 15 నుంచి 30 రోజులకు పెంచాలని పేర్కొంది. ఈమేరకు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలకు సంబంధించిన మాస్టర్ సర్క్యులర్‌ను బుధవారం జారీ చేసింది. కోట్లాది మంది పాలసీదారుల ప్రయోజనాలు కాపాడేందుకు ఎప్పటికప్పుడు తీసుకొస్తున్న సంస్కరణల్లో భాగంగా ఈ సర్క్యులర్‌ను జారీ చేసినట్లు ఐఆర్‌డీఏఐ పేర్కొంది. ఆవిష్కరణలను, కస్టమర్ అనుభవాన్ని, సంతృప్తిని మెరుగుపరచడానికి అనుకూలమైన వాతావరణం కల్పించడంలో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలిపింది. ఈ సర్క్యులర్‌లో భాగంగా పెన్షన్ ప్రొడక్టులలో పాక్షిక విత్‌డ్రాకు అనుమతించాలని బీమా సంస్థలకు సూచించింది. పిల్లల ఉన్నత విద్య, వారి వివాహం, ఇంటి కొనుగోలు/ నిర్మాణం, వైద్య ఖర్చులు వంటి ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు ఈ వెసులుబాటు కల్పించాలంది. పాలసీల సరెండర్ విషయంలో.. సరెండర్ చేసే పాలసీదారులకు, కొనసాగుతున్న పాలసీదారులకు సహేతుకత, వారి సొమ్ముకు తగిన విలువ అందేలా చూడాలని ఐఆర్‌డీఏఐ పేర్కొంది. పాలసీదారుల ఫిర్యాదుల పరిష్కారానికి బలమైన వ్యవస్థలను ఏర్పాటుచేయాలంది. ఏదైనా ఫిర్యాదుకు సంబంధించి బీమా అంబుడ్స్‌మన్ ఆదేశాలను 30 రోజుల్లో అమలుచేయనట్లయితే ఒక్కో ఫిర్యాదుపై రోజుకు రూ.5వేలు చొప్పున బీమా సంస్థ జరిమానా ఎదుర్కోవాల్సి వస్తుందని సర్క్యులర్‌లో పేర్కొంది. మిస్- సెల్లింగ్ అరికట్టడంతో పాటు పాలసీదారులకు నష్టం వాటిల్లకుండా బీమా సంస్థలు చర్యలు తీసుకోవాలని సూచించింది.




# ఓపెన్ ఎఐ 'ఐఫోన్ల'ను నిషేధిస్తాం



బిలియనీర్ ఎలన్ మస్క్ ఆపిల్ కంపెనీకి ఝలక్ ఇచ్చారు. ఐఫోన్ ఫోన్ల ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఆపిల్ ఒకవేళ ఓపెన్‌ఎఐ కృత్రిమ మేధాను నిక్షిప్తం చేస్తే ఆ ఉత్పత్తులను నిషేధిస్తామని టెస్లా, స్పేస్‌ఎక్స్, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్‌ను ఐఫోన్ల ఆపరేటింగ్ సిస్టమ్‌లలోకి చేర్చినట్లయితే ఆ పరికరాలను ఉపయోగించకుండా తన కంపెనీల సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. సోమవారం జరిగిన ఆపిల్ వార్షిక వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ తర్వాత ఎలన్ మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఐఫోన్లలో ఓపెన్ ఎఐని చేర్చడం భద్రత ఉల్లంఘనేనని.. ఆమోదయోగ్యం కాదని ఎలన్ మస్క్ పేర్కొన్నారు. ఓపెన్ ఎఐ వినియోగదారుల భద్రత, గోప్యతను ఎలా కాపాడగలదని ఎలన్ మస్క్ ఎక్స్‌లో ప్రశ్నించారు. ఐఫోన్ తయారీదారు ఇటీవల 'ఆపిల్ ఇంటెలిజెన్స్' పేరుతో ఎఐని అభివృద్ధి చేసింది. దీన్ని త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్లు కూడా ఆపిల్ కంపెనీ వెల్లడించింది.

# నిరుద్యోగం సమస్యనే కాదు



**న్యూఢిల్లీ :** నరేంద్ర మోడీ ప్రభుత్వానికి స్వామి భక్తిని ప్రకటించుకోవడంలో ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా పోటీ పడుతున్నారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంటే.. పిజి, పిహెచ్‌డిలు చేసిన వారు అటెండర్ పోస్టులకు పోటీపడుతుంటుంటే.. అరవింద్ పనగారియా మాత్రం నిరుద్యోగం పెద్ద సమస్యనే కాదని చెప్పడం గమనార్హం. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పనగారియా మాట్లాడుతూ.. భారతదేశ ప్రధాన సవాలు ఉద్యోగాలను సృష్టించడం కాదన్నారు. ఎక్కువ శ్రమతో కూడిన రంగాలకు మూలధనాన్ని కేటాయించడం ద్వారా ఉపాధిని పెంచవచ్చన్నారు. భారతదేశంలో నిరుద్యోగం పెరుగుతోందని ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు బిజెపి ప్రభుత్వంపై నిరంతరం విమర్శలు చేసిన విషయం తెలిసిందే. పలు రంగాలకు భారీగా మూలధనం అవసరం ఉంటుందని.. కానీ వాటిలో తగినంత కార్మికులకు అవకాశాలు ఉండవని పనగారియా అన్నారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే రంగాలకు మూలధనాన్ని మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే బడ్జెట్‌కు సిద్ధమవుతున్న తరుణంలో తనకు ఇది ఒక ముఖ్యమైన పరీక్ష అని పనాగరియా పేర్కొన్నారు. దేశం పరిస్థితిని అంచనా వేయడానికి ఎకనామిక్స్ టైమ్స్ ఇటీవల ఒక సర్వే చేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వానికి నిరుద్యోగం ప్రధాన సవాలు అని గుర్తించింది. దీనికి తోడు ద్రవ్యోల్బణం, అసమానత, రైతుల సమస్యలు, నిరంకుశత్వం పెరగడం, జైలులో ఉన్న ప్రతిపక్ష నాయకుల సంఖ్య పెరుగుతోండటంపై ఆందోళన వ్యక్తం అయ్యింది. దేశంలో నిరుద్యోగం ప్రమాదకరస్థాయికి చేరిందని ప్రభుత్వ మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు కౌశిక్ బసు కూడా గత నెలలో ఆందోళన వ్యక్తం చేశారు.

దీనిపై తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్థిక నిపుణులు నిరుద్యోగంపై ఆందోళన వ్యక్తం చేస్తోంటే.. మరోవైపు పనగారియా మాత్రం అది సమస్యనే కాదని పేర్కొనడం గమనార్హం. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే రంగాలకు మూలధనాన్ని మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే బడ్జెట్‌కు సిద్ధమవుతున్న తరుణంలో తనకు ఇది ఒక ముఖ్యమైన పరీక్ష అని పనాగరియా పేర్కొన్నారు. దేశం పరిస్థితిని అంచనా వేయడానికి ఎకనామిక్స్ టైమ్స్ ఇటీవల ఒక సర్వే చేసింది. ఎన్‌డిఎ ప్రభుత్వానికి నిరుద్యోగం ప్రధాన సవాలు అని గుర్తించింది.

# డబ్బుకు సెక్యూరిటీతో పాటు అధిక వడ్డీ కావాలా?




న్యూఢిల్లీ : సంపాదించిన డబ్బును జాగ్రత్తగా దాచుకోవాలని ప్రతీ ఒక్కరూ భావిస్తారు. అయితే ఆ డబ్బుకు ఎంతో కొంత ఆదాయం రావాలనే ఆలోచనతో ఉంటారు. దీంతో రకరకాల మార్గాల్లో పెట్టుబడులు పెడుతుంటారు.కొందరు రియల్ ఎస్టేట్‌లో పెడితే, మరికొందరు షేర్ మార్కెట్లోకి పెట్టుబడులు పెడుతారు. అయితే ఇవి ఎంతో కొంత రిస్క్‌తో కూడుకున్న అంశాలుగా చెప్పొచ్చు. మరి ఎలాంటి రిస్క్ లేకుండా మీ పెట్టుబడికి మంచి రిటర్న్ వచ్చే అవకాశం ఉంటే భాగుంటుంది కదూ! మీలాంటి వారి కోసమే పోస్టాఫీస్ మంచి పథకాన్ని అందిస్తోంది.పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ పేరుతో ఈ పథకాన్ని అందిస్తోంది. ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా కేవలం వడ్డీ ద్వారానే మీరు రూ. 4.5 లక్షలు పొందొచ్చు. ఇంతకీ ఈ డబ్బు పొందాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి. అసలు టైమ్ డిపాజిట్ స్కీమ్ పథకం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ పథకంలో 5ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఇందులో పెట్టుబడిగా పెట్టిన మొత్తానికి అత్యధికంగా 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. ముఖ్యంగా పదవి విరమణ పొందిన వారికి, భారీగా నగదు చేతిలో వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది.ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇన్‌కంటాక్స్ శాఖ సెక్షన్ 80సి ప్రకారం ఏడాదికి 1.5 లక్షల వరకూ ట్యాక్స్ మినహాయింపు కూడా పొందవచ్చు. ఈ పథకంలో మొత్తం నగదు ఒకేసారి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వడ్డీ ఎప్పటికప్పుడు జమ అవుతుంటుంది. ఓ రకంగా చెప్పాలంటే ఇది పోస్టాఫీసు ఎఫ్‌డి లాంటిది. ఈ టైమ్ డిపాజిట్ స్కీమ్‌లో ఏడాది వరకు పెట్టుబడి పెడితే 6.9 శాతం వడ్డీ లభిస్తుంది. రెండో ఏడాదికి అయితే 7 శాతం వడ్డీ చెల్లిస్తారు. ఇక మూడవ ఏడాదికి 7.1 శాతం వడ్డీ లభిస్తుంది. మరో రెండేళ్లు 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. అయితే ఈ పథకంలో కేవలం ఒక్కరు మాత్రమే కాకుండా ముగ్గురు కలిసి కూడా చేరొచ్చు. ఈ పథకంలో కనిష్టంగా 1000 రూపాయలు ఇన్వెస్ట్ చేయవచ్చు. గరిష్టంగా ఎంతైనా ఉంటుంది. అయితే స్కీమ్ ప్రారంభించిన ఆరు నెలల వరకూ విత్‌డ్రా చేసేందుకు అవకాశం ఉండదు. ఉదాహరణకు మీరు ఒకేసారి ఈ స్కీమ్‌లో రూ. 10 లక్షలు డిపాజిట్ చేశారనుకుందాం. ఐదేళ్లకు మీకు వడ్డీ రూపంలో రూ. 4 లక్షల 49 వేల 948 రూపాయలు లభిస్తాయి.

# పెరిగిన ఉక్కు దిగుమతులు.....



న్యూఢిల్లీ : ప్రపంచంలో రెండో అతిపెద్ద ముడి ఉక్కు ఉత్పత్తిదారు అయిన భారత్‌లో ఉక్కు డిమాండ్ పుంజుకుంది. దేశంలో నిర్మాణ, ఆటోమోటివ్ రంగాల నుంచి డిమాండ్ పెరగడంతో ఉక్కుకు డిమాండ్ భారీఎత్తున పెరిగింది.

రాయిటర్స్ సంస్థ తెలిపిన డేటా ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ఫినిష్డ్ ఉక్కు దిగుమతులు ఐదేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల కాలంలో దక్షిణ కొరియా, చైనా.. భారత్‌కు ఉక్కును ఎగుమతి చేసే దేశాలలో అగ్రస్థానంలో ఉన్నాయి. భారత్ ఏప్రిల్, మే నెలల్లో 11 లక్షల మెట్రిక్ టన్నుల ఫినిష్డ్ స్టీల్‌ను దిగుమతి చేసుకుంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 19.80% పెరిగింది. దేశీయ పూర్తి ఉక్కు వినియోగం ఏప్రిల్, మేలో 10.50% పెరిగి ఆరేళ్ల గరిష్ఠ స్థాయి 2.30 కోట్ల టన్నులకు చేరుకుంది. ఇది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా యూరోప్, యూఎస్‌లో ఉక్కు డిమాండ్ మందగించినప్పటికీ.. భారత్‌లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి, అధిక మౌలిక సదుపాయాల వ్యయం కారణంగా ప్రపంచ ఉక్కు తయారీదారులకు భారత్ లాభదాయకమైన మార్కెట్‌గా మారింది. మార్చిలో ముగిసిన మునుపటి ఆర్థిక సంవత్సరంలో భారత్.. ఉక్కు నికర దిగుమతిదారుగా ఉంది. దేశం 83 లక్షల మెట్రిక్ టన్నుల ఫినిష్డ్ ఉక్కును దిగుమతి చేసుకుంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 38.10% ఎక్కువ.

# భారీ లాభాల్లో మొదలైన దేశీయ మార్కెట్లు....!



అంతర్జాతీయంగా సానుకూల సంకేతాల నేపథ్యంలో గురువారం ఉదయం దేశీయ మార్కెట్లు ఉత్సాహంగా ట్రేడింగ్ మొదలు పెట్టాయి. ఉదయం 9.23 సమయంలో నిఫ్టీ 121 పాయింట్లు పెరిగి 23,444 వద్ద, సెన్సెక్స్ 330 పాయింట్లు పెరిగి 76,937 వద్ద ట్రేడవుతున్నాయి.ఆస్ట్రా మైక్రోవేవ్స్, జైకార్ప్, జేపీ అసోసియేట్స్, మైక్రోటెక్ డెవలపర్స్, దిలీప్ బిల్డ్‌కాన్ షేర్ల విలువ పెరగ్గా.. మారికో లిమిటెడ్, ఎల్కాన్ ఇంజినీరింగ్, డాబర్ ఇండియా, సన్ టీవీ నెట్‌వర్క్, హిందూస్థాన్ యునిలీవర్ షేర్ల ధరలు కుంగాయి. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని చైనా, జపాన్ ప్రధాన సూచీలు మినహా మిగిలిన ముఖ్యమైన మార్కెట్లు లాభాల్లో ఉన్నాయి. వడ్డీ రేట్లపై ఫెడ్ నిర్ణయంతో నిన్న అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. డోజోన్స్ 51 పాయింట్లు పతనం కాగా.. నాస్‌డాక్, ఎస్‌అండ్‌పీ 500 లాభపడ్డాయి. ఇక మార్కెట్ వర్గాల అంచనాలకు తగ్గట్లుగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్, వరుసగా ఏడో సమీక్షలోనూ కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. 23 ఏళ్ల గరిష్ఠ స్థాయి అయిన 5.25- 5.50 శాతం వద్దే కొనసాగిస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం స్థిరంగా 2 శాతం వైపునకు చలిస్తోందని గట్టి నమ్మకం కుదిరాకే, వడ్డీ రేట్లను తగ్గించే దిశగా అడుగులు వేస్తామని ఫెడ్ స్పష్టం చేసింది. అయితే ఈ ఏడాది ఒకసారి మాత్రమే వడ్డీరేట్ల కోతకు అవకాశం ఉందని సంకేతం ఇచ్చింది.

# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు..

## రూ.8లక్షల రివార్డు అందజేత



**కరీంనగర్ :** మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయిన ఇద్దరు మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు వరంగల్ ఇన్చార్జి కమిషనర్ అభిషేక్ మహంతి కరీంనగర్ కమిషనరేట్ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మావోయిస్టు దంపతులు తిక్క సుష్మిత అలియాస్ చైతే మడకం దూల అలియాస్ దూల పోలీసుల ఎదుట లొంగి పోయారన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్ గా పనిచేశారన్నారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదంపల్లి గ్రామానికి చెందిన తిక్క సుశ్మిత (27) ఇంటర్మీడియేట్ వరకు చదువుకుందని, తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడుగా పనిచేశాడన్నారు. అతన్ని చూసి ఆకర్షితురాలైన సుష్మిత తన చదువు అనంతరం 2016 సంవత్సరంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు. ఛత్తీస్ గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, పరియా గ్రామానికి చెందిన మడకం దూల అలియాస్ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడన్నారు. తన అన్నయ్య అయినా ఐయేత 2008 సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడని, అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015 వ సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ అయిన జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30 వ తేదీన వివాహం చేసుకున్నారన్నారు. తరువాత వివిధ హోదాల్లో పలు చోట్ల పనిచేశారన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన మావోయిస్టు దంపతులు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. వీరిరువురికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నగదు రివార్డ్ వున్నదని 8 లక్షల రూపాయలు బ్యాంకు డీడీ రూపంలో వారికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీపీ తిరుమల్, హసనపర్తి ఇన్స్పెక్టర్ సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంబానీ కోడలా మజాకానా...

## రాధికా మర్చంట్ క్రూయిజ్ పార్టీ లుక్స్ చూశారా..?



చిన్నదైనా.. పెద్దదైనా సెలబ్రిటీల ఇళ్లలో జరిగే ప్రతి వేడుకా అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ఇక అపర కుబేరుడైన ముకేశ్ అంబానీ ఇంట జరిగే వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ముఖ్యంగా ఈ ఏడాది అంబానీ ఇంట జరిగిన వేడుకలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ – రాధిక మర్చంట్ వివాహం ఈ ఏడాది జులైలో జరగనున్న విషయం తెలిసిందే. దీంతో అంబానీ ఇంట ఐదు నెలల ముందే పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. మార్చిలో జరిగిన తొలి ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు హాజరై సందడి చేసిన విషయం తెలిసిందే. ఇక గత నెలలో రెండో ప్రీ వెడ్డింగ్ వేడుకలను కూడా నిర్వహించారు. అత్యంత విలాసవంతమైన భారీ క్రూయిజ్‌లో నాలుగు రోజులు పాటు సముద్రంలోనే ఈ వేడుకలు జరిగాయి. ఇక ఈ వేడుకల్లో కాబోయే పెళ్లి కూతురు ఆకర్షణీయమైన దుస్తుల్లో అలరించింది. సందర్భానికి తగినట్లుగా రెడీ అవ్వడం రాధికకు వెన్నతో పెట్టిన విద్య. పండుగలు, పూజలప్పుడు సంప్రదాయ వస్త్రధారణతో మెరిసిపోయే ఈ ముద్దుగుమ్మ.. పార్టీలు, ఇతర అకేషన్లలో మోడ్రన్ లుక్‌లో దర్శనమిస్తుంటుంది. ఈ నేపథ్యంలో క్రూయిజ్ పార్టీలో అంబానీ స్టేటస్‌కు తగ్గట్లు మోడ్రన్ డ్రెస్సులతో అలరించింది. మరోసారి తన ఫ్యాషన్ లుక్స్‌తో కట్టిపడేసింది. ఈ మోడ్రన్ డ్రెస్సుల్లో అంబానీ కోడలా మజాకానా అనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

# తెలంగాణలో కొనసాగుతున్న ఆవర్తన ద్రోణి.. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు


హైదరాబాద్ : తెలంగాణ నుంచి మధ్య బంగాళాఖాతంలోని పాంతాల వరకు కొనసాగిన ద్రోణి శుక్రవారం రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 5.8 కి.మీ మధ్యలో కొనసాగుతుంది. గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం మెదక్ జిల్లాలో వడగాళ్ల వాన కురిసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట,జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. అదే విధంగా ఆదివారం నిజామబాద్, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, ములుగు,




భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు రెండు రోజులు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు

న్యూఢిల్లీ: ఎంబిబిఎస్, బిడిఎస్, ఇతర వైద్య కోర్సుల అడ్మిషన్ల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) యుజి,2024 రాసిన 1,563 మంది అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని రద్దు చేశామని, జూన్ 23న మరోసారి నిర్వహించే పరీక్షలో ఆ వి ద్యార్థులు పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నామని గురువారం సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. గ్రేస్ మార్కులు ఇచ్చిన అభ్యర్థులు మరోసారి పరీక్షను రాసే అవకాశాన్ని కల్పిస్తున్నామని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపా రు. కాగా..అడ్మిషన్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టే ఇవ్వలేమని పిటిషనర్లకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. జూన్ 23న మరోసారి నిర్వహించే పరీక్షలో పాల్గొనలేమని ఆ 1,563 మంది విద్యార్థులు భావిస్తే గ్రేస్ మార్కులు మినహాయించి వారికి వచ్చిన అసలు మార్కులను విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది. మరోసారి నిర్వహించే పరీక్ష ఫలితాలను జూన్ 30న ప్రకటిస్తామని, ఎంబిబిఎస్, బిడిఎస్, ఇతర కోర్సుల కౌన్సెలింగ్ జులై 6న ప్రారంభమవుతుందని కేంద్రం తెలిపింది. కేంద్రం ఇచ్చిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం గ్రేస్ మార్కులు ఇవ్వడడంతోపాటు ఇతర అంశాలపై పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను జులై 8న విచారిస్తామని తెలిపింది. ప్రశ్నాపత్రం లీకేజీ, ఇతర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న పిటిషనర్లు నీట్ యుజి, 2024 పరీక్షను రద్దు చేయాలని కోరుతున్నారు. ఎడ్‌టెక్ సంస్థ ఫిజిక్స్ వాలా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అలఖ్ పాండేతోసహా పలువురు నీట్‌యుజి, 2024పై పిటిషన్లు దాఖలు చేశారు. కాగా..దేశవ్యాప్తంగా 4,750 సెంటర్లలో నీట్ పరీక్షను మే 5న ఎన్‌టిఎ నిర్వహించింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. జూన్ 14న ఫలితాలను ప్రకటించ వలసి ఉండగా ముందుగానే జూన్ 4న విడుదల చేశారు. జవాబు పత్రాల మూల్యాంకనం ముందుగానే పూర్తయిన కారణంగా ఫలితాలను ముందుగానే ప్రకటించినట్లు తెలుస్తోంది. ప్రశ్నాపత్రం లీకేజి, 1500 మందికి పైగా అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడంపై విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. వివిధ హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌టిఎ చరిత్రలోనే మొట్టమొదటిసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. వీరిలో ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని ఒకే కేంద్రంలో పరీక్ష రాసినవారే కావడంతో పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అక్రమాలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు జూన్ 10న ఢిల్లీలో నిరసన తెలిపారు. గ్రేస్ మార్కులు కలపడం వల్లనే 67 మంది విద్యార్థులు టాప్ ర్యాంకు సాధించారని వారు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్, ఇతర సంబంధిత కోర్సులలో అడ్మిషన్ల కోసం నీట్ యుజిని ఎన్‌టిఎ నిర్వహిస్తోంది.




# గొర్రెల స్కామ్ పై ఇడి నజర్



హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల స్కాం కేసులో విచారణకు ఇడి రంగంలోకి దిగింది. ఈ కేసులో రూ. 700 కోట్ల అవినీతి జరిగినట్టు ఆరోపణలు రా వడం తో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ) కింద ఇడి విచారణ చేపట్టేందుకు సిద్ధం అయ్యింది. ఈ చట్టం కింద ఇసిఐఆర్‌ను ఇడి నమోదు చేసింది. ఈ సందర్భంగా మ నీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద దీనిపై విచారణ చేపట్టాలని నిర్ణయించడంతో పాటు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గొ ర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఎండికి ఇడి లేఖ రాసిం ది. గొర్రెల పంపిణీకి సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వాలని ఆ సంస్థను ఆదేశించింది. గొర్రెల కొనుగోళ్ల కోసం ఏ యే జిల్లాలో ఏ అధికారి ఖాతాలో డబ్బుజమైంది..? ఎంత జమ చేశారు? తదితర వివరాలను ఇవ్వాలని సూచించింది. దీం తోపాటు గొర్రెల ర వాణా కోసం కాంట్రాక్టు కుదుర్చుకున్న ఏజెన్సీల వివరాల గురిం చి కూడా ఇవ్వాలని ఇడి ఈ లేఖలో కో రింది.

ఈ నేపథ్యంలోనే జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి అడ్రస్, ఫోన్ నంబర్లు, వారి బ్యాంకు ఖాతాల వివరాలు, వారి చెల్లించిన డిడిల సమాచా రం, వాటి తాలుకూ బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి ఆ లేఖలో సూచించింది. వీరితో పా టు గొర్రెలు అమ్మిన వారి వి వరాలు, వారి పేర్లు, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి పేర్కొంది. దీం తోపాటు జిల్లాల వారీగా గొర్రెల రవాణాకు ఉపయోగించిన వా హనాలు, ఆయా వాహనాల నెంబర్‌లతో పాటు గొర్రెల మేత కోసం వాడిన దాణా, ఆ దాణా ఎవరి దగ్గరి నుంచి కొనుగోలు చేశారు, జిల్లాల వారీగా వివరాలను, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను పేర్కొనాలని ఇడి తెలిపింది. ఇవన్నీ అందజేయాలని ఆదేశిస్తూ ఇడి లేఖ రాయడం ప్రస్తుతం తెలంగాణలో సంచలనం సృష్టించింది.

**ఇప్పటికే పదిమంది నిందితులను గుర్తించిన ఏసిబి...**

పశుసంవర్ధకశాఖ మాజీ ఎండి రాంచందర్ నాయక్, అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లపై ఏసిబి కస్టడీ విచారణ కొనసాగుతుండగా గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ ఏజెన్సీల వివరాల గురించి కూడా ఇడి ఆరా తీస్తోంది. గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ లకు డబ్బులను ఎందుకు బదలాయించాల్సి వచ్చిందన్న ప్రశ్నకు ప్రస్తుతం ఏసిబి కస్టడీలో ఉన్న అధికారులు జవాబు ఇవ్వలేదని సమాచారం.మరోవైపు గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందన్న ఏసిబి అధికారులు ఈ కేసులో పది మంది నిందితులను గుర్తించారు.

**రూ. 700 కోట్ల అవినీతి..**

కాగా, తెలంగాణలో గొర్రెల కొనుగోళ్లలో రూ.700 కోట్ల స్కాం జరిగిందని ఏసిబి ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గొర్రెల కొనుగోలు వ్యవహారంపై ఇడి ఫోకస్ పెట్టింది. ఎసిబి కేసు ఆధారంగానే ఇడి దర్యాప్తు ప్రారంభించనుంది. గొర్రెల పంపిణీలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇడి రంగంలోకి దిగడంతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

# పాఠ్యపుస్తకాలు వెనక్కి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు వెనక్కి తీసుకోవాల ని విద్యాశాఖ ఆదేశించింది. బుధవారం పాఠశాల ల్లో ఒకటవ తరగతి నుంచి పదోతరగతి వర కు వి ద్యార్థులకు అధికారులు పాఠ్యపుస్తకాలు వ ర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు.24 లక్షల మంది వి ద్యార్థులకు 2కోట్ల 10లక్షలు పాఠ్యపుస్తకాలు ము ద్రించారు.ఇందుకోసం రూ.120 కోట్లు వెచ్చించారు. ఇప్పుడు 24 లక్షల పుస్తకాలు తిరిగి వెనక్కు తీసుకుంటున్నారు. ఒక్క పుస్తకానికి క నీసం రూ. 20 ఖర్చు అయిందనుకున్నా వీటి విలువ దాదాపు 5 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఒక చిన్న ముద్రణ తప్పు వల్ల ఈ విద్యాశా ఖ పె ద్ద మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చిందని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రా రంభించిన తొలిరోజు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామన్న ఆనందం ప్రభుత్వ వర్గాల్లో లేకుండా పో యింది. పాఠ్యపుస్తకాల్లో ముందు మాట మా ర్చకుండా ముద్రించడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com